


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం | ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 182 | ఆదివారం 15 - 3 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 182 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 15 SUNDAY MARCH 2026 | PAGES : 8 | Rs :2-00


## తెలంగాణలో వంటగ్యాస్ కొరత లేదు: ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణలో వంటగ్యాస్ కొరత లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజలు గ్యాస్ సిలిండర్ ధరలు పెరుగుతాయని లేదా కొరత ఏర్పడుతుందనే ఆందోళనతో ముందుగానే ఎక్కువగా బుక్ చేసుకుంటున్నారని, దీనితో సాధారణం కంటే రెట్టింపు సిలిండర్లు బుక్ అవుతున్నాయని తెలిపారు. తెలంగాణలో గృహ అవసరాలకు ఎలాంటి వంటగ్యాస్ కొరత లేదని, వాణిజ్య సిలిండర్ల కొరత మాత్రమే ఉందని తెలిపారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో 810 మంది ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని, ప్రస్తుత పరిస్థితులపై వారితో చర్చించామని మంత్రి తెలిపారు. తెలంగాణలో 1.3 కోట్ల మంది ఎల్పీజీ వినియోగదారులు ఉన్నట్లు వెల్లడించారు. దీపం పథకం కింద 28 లక్షల మంది ఎల్పీజీని వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. గృహ వినియోగదారులు ప్రతి నెల 60 లక్షల సిలిండర్లు ఉపయోగిస్తున్నట్లు చెప్పారు.

## రెండు ఎల్పీజీ నౌకలు హార్ముజ్‌ను దాటాయి... వంటగ్యాస్‌కు ఇబ్బంది లేదు: కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ : భారతదేశ జెండాలు కలిగిన రెండు ఎల్పీజీ నౌకలు శనివారం సురక్షితంగా హార్ముజ్ జలసంధిని దాటాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో ఈ జలసంధిని ఇరాన్ మూసివేసిన విషయం తెలిసిందే. దీనితో హార్ముజ్‌కు ఇరువైపుల వందలాది నౌకలు నిలిచిపోయాయి. భారత ప్రభుత్వం సంప్రదింపుల నేపథ్యంలో, భారత జెండాలు కలిగిన నౌకలు వెళ్లడానికి ఇరాన్ అంగీకరించింది. ఈ క్రమంలో రెండు నౌకలు హార్ముజ్‌ను దాటాయి.శివాలిక్, నందాదేవి పేరు గల నౌకలు గుజరాత్‌లోని ముంద్రా, కాండ్లా పోర్టుల వైపు వస్తున్నాయని షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా తెలిపారు. ఈ నౌకల్లో సుమారు 92 వేల టన్నుల ఎల్పీజీ ఉందని, మార్చి 16 లేదా 17వ తేదీన ఇవి భారత్‌కు చేరుకునే అవకాశం ఉందని వెల్లడించారు.

**వంట గ్యాస్ విషయంలో ఇబ్బంది లేదు**




గృహ వినియోగదారులకు వంట గ్యాస్ విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని కేంద్రం హామీ ఇచ్చింది. ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించింది. అవసరం లేకున్నా చాలామంది ఆందోళనతో బుకింగ్ చేస్తున్నారని, అలాంటి చర్యలకు దూరంగా ఉండాలని కోరింది. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని రాష్ట్రాలని కోరినట్లు కేంద్రం తెలిపింది. ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది.వాణిజ్య సిలిండర్ల కొరతపై కూడా కేంద్రం స్పందించింది. ప్రాధాన్యత క్రమంలో వాణిజ్య సిలిండర్లు సరఫరా చేస్తున్నట్లు తెలిపింది. ఎల్పీజీని అక్రమంగా నిల్వ చేసిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించింది. ఎల్పీజీ సరఫరాలో గృహాలు, ఆసుపత్రులు, హాస్టళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపింది. బుకింగ్ కోసం గ్రామాల్లో 45 రోజులు, పట్టణాల్లో 25 రోజుల కనీస గడువు ఉందని గుర్తు చేసింది.గల్ఫ్‌లో ఉండిపోయిన భారతీయ నౌకలు సురక్షితంగా ఉన్నాయని కేంద్రం తెలిపింది. అందులోని సిబ్బంది కూడా సురక్షితంగా ఉన్నట్లు వెల్లడించింది. హర్ముజ్ జలసంధి పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నట్లు తెలిపింది. నావికుల కుటుంబ సభ్యులకు సమాచారం ఎప్పటికప్పుడు చేరవేస్తున్నామని తెలిపింది.

## సింగపూర్ నుంచి డ్రోన్ల అక్రమ రవాణా.. శంషాబాద్ లో 70 డ్రోన్లు పట్టివేత




హైదరాబాద్: రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పెద్ద సంఖ్యలో డ్రోన్లను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సింగపూర్ నుంచి అక్రమంగా తరలిస్తున్న దాదాపు 70 డ్రోన్లను ఈ రోజు పట్టుకున్నారు. రెండు వేర్వేరు విమానాల్లో వీటిని తరలిస్తున్న ముగ్గురు ప్రయాణికులను గుర్తించిన అధికారులు.. వారిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన ఈ డ్రోన్ల విలువ సుమారు 50 లక్షల రూపాయల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అంత పెద్ద మొత్తంలో డ్రోన్లను ఎందుకు తీసుకువస్తున్నారు? దీని వెనుక ఎవరి హస్తం ఉందనే కోణంలో అధికారులు విచారణ జరుపుతున్నారు.మరోవైపు, పశ్చిమాసియా దేశాల్లో యుద్ధం ముదురుతుండటం వల్ల అక్కడి గగనతలాన్ని మూసివేయడంతో శంషాబాద్ ఎయిర్ పోర్టుపై తీవ్ర ప్రభావం పడింది. భద్రతా కారణాల దృష్ట్యా హైదరాబాద్ నుంచి వివిధ అంతర్జాతీయ దేశాలకు వెళ్లాల్సిన విమాన సర్వీసులను అధికారులు రద్దు చేశారు. శనివారం ఒక్కరోజే మొత్తం 13 అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిచిపోయాయి. దీనితో విదేశాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు ఎయిర్ పోర్టులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యుద్ధం కారణంగా అంతర్జాతీయ విమాన రాకపోకలు అస్తవ్యస్తంగా మారడంతో ఎయిర్ పోర్టులో హై అలర్ట్ ప్రకటించారు.

## లేని గ్యాస్ కొరతను సృష్టించి ప్రజలను భయపెడుతున్నారు: రాంచందర్ రావు



హైదరాబాద్: గ్యాస్ కొరత, మూసీ ప్రాజెక్టు అంశాలపై ప్రభుత్వ తీరును తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా ఎండగట్టారు. దేశంలో అసలు గ్యాస్ కొరత అనేదే లేదని స్పష్టం చేసిన ఆయన, కొంతమంది కావాలనే లేని కొరతను సృష్టించి ప్రజలను భయపెడుతున్నారని ఆరోపించారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితుల వల్ల అనేక దేశాల్లో ఇంధన ధరలు ఆకాశాన్ని తాకుతున్నా, ప్రధాని మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం భారత్‌లో ధరలను నియంత్రణలో ఉంచిందని గుర్తుచేశారు. గతంలో రూ. 1,200 వరకు ఉన్న గ్యాస్ ధరను రూ. 900లకు తగ్గించి సామాన్యుడిపై భారం తగ్గించిన ఘనత కేంద్రానిదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఇక మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు విషయంలో బీజేపీ వైఖరిని స్పష్టం చేస్తూ, తాము నది శుద్ధికి వ్యతిరేకం కాదని, కానీ ప్రాజెక్టు పేరుతో పేదల ఇళ్లను కూల్చడాన్ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని రాంచందర్ రావు హెచ్చరించారు. మూసీ ప్రాజెక్టు కోసం 50 మీటర్ల బఫర్ జోన్ అవసరమే లేదని, కేవలం ఒక గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం 100 ఎకరాల భూమిని సేకరించాలని చూడటం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. గుజరాత్‌లో సబర్మతి ప్రాజెక్టును ఎవరికీ నష్టం కలగకుండా ఏ విధంగా పూర్తి చేశారో ప్రభుత్వం గమనించాలని సూచించారు.

## ఆయిల్ పామ్ పంట వేయండి...

### మార్కెట్ సమస్య లేదు: మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



హైదరాబాద్: రైతులు ధైర్యంగా ఆయిల్ పామ్ పంట వేయాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఈ పంటకు నీటి సమస్య, మార్కెట్ సమస్య లేదని అన్నారు. అన్ని విధాలా రైతులకు లాభాలు ఇచ్చే పంట ఆయిల్ పామ్ అని వెల్లడించారు. సిద్దిపేట, జనగామ జిల్లాలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని మరో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. రైతులకు పెట్టుబడి, ఎరువులు అన్నీ అందిస్తున్నామని తెలిపారు. తాను మంత్రిగా వచ్చిన సమయానికి ఆయిల్ పామ్ టన్ను రూ.12 వేలు ఉండేదని, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి టన్ను ధర రూ.20 వేలకు పైగా పెంచామని చెప్పారు. నర్మెట్టలో త్వరలో రైతు మేళా నిర్వహిస్తామని అన్నారు.

## మిథున్ రెడ్డి బెయిల్ అంశంలో కీలక పరిణామం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయంగా సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి సంబంధించి హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో మిథున్ రెడ్డికి గతంలో విజయవాడ ఏసీబీ కోర్టు మంజూరు చేసిన బెయిల్ ఉత్తర్వులను సవాలు చేస్తూ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు పాక్షికంగా అనుమతించింది. ఏసీబీ కోర్టు తన పరిధిని మించి కొన్ని వ్యాఖ్యలు చేసిందని జస్టిస్ వెంకట జ్యోతిర్మయి నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది.ఈ కేసు దర్యాప్తు ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని, మిథున్ రెడ్డి విషయంలో ఛార్జ్ షీట్ కూడా దాఖలు కాలేదని హైకోర్టు గుర్తు చేసింది. అయినప్పటికీ, ఏసీబీ కోర్టు తన బెయిల్ ఉత్తర్వుల్లో దర్యాప్తు ముగిసినట్లు పేర్కొనడం, గూగుల్ టేక్ అవుట్ వంటి సాంకేతిక ఆధారాలను, సాక్షుల వాంగ్మూలాలను పరిగణనలోకి తీసుకోలేమని వ్యాఖ్యానించడంపై హైకోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ విధమైన వ్యాఖ్యలు కేసు దర్యాప్తును నీరుగార్చేలా ఉన్నాయని, వీటిని ఆధారంగా చేసుకుని ఇతర నిందితులు కూడా బెయిల్ కోరే ప్రమాదం ఉందని సీఐడీ తరపు న్యాయవాదులు సిద్ధార్థ్ లూత్రా, సిద్ధార్థ్ అగర్వాల్ వినిపించిన వాదనలతో హైకోర్టు ఏకీభవించింది.అయితే, మిథున్ రెడ్డికి మంజూరైన బెయిల్‌ను రద్దు చేయడానికి మాత్రం హైకోర్టు నిరాకరిం చింది. కేవలం బెయిల్ ఉత్తర్వుల్లో ఏసీబీ కోర్టు ప్రస్తావించిన వివాదాస్పద అంశాలను మాత్రమే నిలిపివేస్తూ తుది తీర్పునిచ్చింది.

## ఫలించిన దౌత్యం.. హార్ముజ్ దాటనున్న మరిన్ని భారత ట్యాంకర్లు



న్యూఢిల్లీ : మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నడుమ హార్ముజ్ జలసంధిలో భారత నౌకలకు మార్గం సుగమమైంది. ఇప్పటికే రెండు ఎల్పీజీ నౌకలు ఈ ప్రాంతాన్ని సురక్షితంగా దాటిన నేపథ్యంలో, మరిన్ని భారత ట్యాంకర్లు ఈ కీలక జలమార్గాన్ని దాటేందుకు సిద్ధంగా ఉన్నాయని విశ్వసనీయ వర్గాలు శనివారం తెలిపాయి. భారత నౌకలకు సురక్షిత మార్గాన్ని కల్పిస్తామని ఇరాన్ హామీ ఇవ్వడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది.ప్రధాని నరేంద్ర మోదీ, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ మధ్య జరిగిన ఉన్నత స్థాయి చర్చల ఫలితంగా రవాణాకు మార్గం సుగమమైంది. ప్రభుత్వ రంగ సంస్థ షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు చెందిన 'శివాలిక్', 'నందా దేవి' అనే రెండు చమురు ట్యాంకర్లు ఇప్పటికే భారత్‌కు బయల్దేరాయి. మరో రెండు రోజుల్లో ఇవి ముంబై లేదా కాండ్లా పోర్టుకు చేరుకునే అవకాశం ఉంది. 'శివాలిక్' నౌకకు భారత నౌకాదళం భద్రత కల్పిస్తోంది. 'నందా దేవి' నౌక 46,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీతో వస్తోంది.డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీఎస్) మార్చి 12 నాటి సమాచారం ప్రకారం, పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో మొత్తం 28 భారత నౌకలు ఉన్నాయి. వీటిలో 778 మంది భారత సిబ్బంది ఉన్నారు. ఈ నౌకల్లో సుమారు 2.15 లక్షల టన్నుల ఎల్ఎన్‌జీ, 4.15 లక్షల టన్నుల ఎల్పీజీ, 17.5 లక్షల టన్నుల ముడి చమురు ఉంది. ఈ నౌకల భద్రతను కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ నిశితంగా పర్యవేక్షిస్తోంది.ప్రపంచంలోని చమురు, గ్యాస్ ఎగుమతుల్లో 20 శాతం హార్ముజ్ జలసంధి గుండానే జరుగుతాయి. ఈ నేపథ్యంలో ఇక్కడి ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం చూపుతాయి. భారత నౌకలకు త్వరలోనే సురక్షిత మార్గం లభిస్తుందని ఇరాన్ రాయబారి మహ్మద్ ఫతాలీ శుక్రవారం సూచించిన సంగతి తెలిసిందే.

## విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పై నాగబాబు ప్రశంసలు

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై జనసేన ఎమ్మెల్సీ నాగబాబు ప్రశంసలు కురిపించారు. టీడీపీ నుంచి బాధ్యతగల నాయకుడు ఎదుగుతున్నారని, ఇందుకు లోకేశ్ తీరే నిదర్శనమని ఆయన అన్నారు. మైలవరంలోని పాఠశాలలో జరిగిన పొరపాటుకు మంత్రిగా లోకేశ్ క్షమాపణ చెప్పడం ఆయన బాధ్యతకు, నాయకత్వ లక్షణానికి నిదర్శనమని నాగబాబు పేర్కొన్నారు.మైలవరంలోని తారకరామ నగర్ మండల పరిషత్ మోడల్ స్కూల్‌లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత లోపం తలెత్తిందని నాగబాబు వెల్లడించారు. ఇది పాఠశాల స్థాయిలో జరిగిన తప్పిదమైనప్పటికీ, విద్యాశాఖ మంత్రిగా నారా లోకేశ్ బాధ్యత స్వీకరించారని వివరించారు. ఈ ఘటనపై లోకేశ్ స్పందించిన తీరును అభినందిస్తున్నానని తెలిపారు.అంతకుముందు, ఆహార నాణ్యతా లోపంపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ, ప్రభుత్వ పాఠశాలలో ఆహార నాణ్యత సరిగా లేదని తన దృష్టికి రాగానే వెంటనే చర్యలు ప్రారంభించామని తెలిపారు. "వెంటనే ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశాం. వారి నివేదిక ఆధారంగా ఫుడ్ ఏజెన్సీని మార్చడంతో పాటు, హెడ్‌మాస్టర్‌ను సస్పెండ్ చేశాం. పర్యవేక్షణను మరింత బలోపేతం చేస్తాం. తల్లిదండ్రుల నుంచి తక్షణ ఫీడ్‌బ్యాక్ కోసం 'లీప్' యాప్‌ను వినియోగిస్తాం" అని వివరించారు."పిల్లలకు, వారి తల్లిదండ్రులకు నా హృదయపూర్వక క్షమాపణలు. ప్రభుత్వ పాఠశాలల్లోని మన విద్యార్థులకు నాణ్యమైన సంరక్షణ అందేలా చూస్తాం. అందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు.

# ఎడిటోరియల్

## ఒక ముగింపు, మరో ఆరంభం!

రాజ్యాంగ విలువలను విశ్వసించే వాజపేయి నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీతో నేను పొత్తు పెట్టుకున్నాను. లౌకికవాద నేతగా, ఓట్లు కైవసం చేసుకునేందుకై హిందువులు––ముస్లింల మధ్య విభేదాలు, వైషమ్యాలు సృష్టించేందుకు ప్రయత్నించే నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీతో కలవలేను'... ఇవి, 2013 జూన్‌లో బీజేపీతో తెగతెంపులు చేసుకున్న సందర్భంలో నితీశ్‌కుమార్ ఉద్ఘాటనలు 'నా రాజకీయ జీవితం మొదలయినప్పుడు హార్ శాసన వ్యవస్థ ఉభయ సభలలోను, పార్లమెంటు ఉభయ సభలలోను సభ్యుడుగా కావాలని ప్రగాఢంగా కోరుకునేవాణ్ణి'... ఇవి, 2026 మార్చిలో రాజ్యసభకు పోటీ చేసేందుకు నిర్ణయించుకున్నానని ప్రకటించిన సందర్భంలో నితీశ్ చెప్పిన మాటలు! భారత రాజకీయాలలో పదమూడు సంవత్సరాలు ఒక సుదీర్ఘకాలం. ఒక దశాబ్దం క్రితం మోదీకి దీటైన ప్రత్యర్థిగా ప్రఖ్యాతుడై ఆ తరువాత క్రమంగా ఆ స్థానం నుంచి గజారుతూ చివరకు ఇప్పుడు మార్గదర్శక్ మండల్ వంటి 'వృద్ధాశ్రమం'లోకి నెట్టివేతకు గురవుతోన్న నేత నితీశ్‌కుమార్. కాలం నిర్దయగా తెచ్చిన ఈ మార్పు మోదీ కేంద్రిత రాజకీయ విశ్వంలో అసహజమైనదేమీ కాదు. నితీశ్‌కుమార్ విద్యాధిక రాజకీయవేత్త. ఇంజనీరింగ్ పట్టభద్రుడైన ఆయన 2005లో బిహార్ ముఖ్యమంత్రిగా రెండోసారి పదవీ ప్రమాణం చేశారు. బిహార్‌ను ఆ రోజుల్లో భారతదేశ రాజకీయ భ్రష్టత్వానికి చిహ్నంగా పరిగణించేవారు. ఎన్నో ప్రతికూలతలను అధిగమిస్తూ రెండు దశాబ్దాల పాటు అధికారంలో కొనసాగిన నితీశ్, ఆ రాష్ట్ర రాజకీయాలను పునరావిష్కరించారు. అంతకంటే ముఖ్యంగా అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండేందుకై ఆయన తనను తాను అనేకసార్లు ప్రభావవంతంగా పునరావిష్కరించుకున్నారు! సమకాలీన భారతదేశంలో నితీశ్‌కుమార్ వలే తరచూ భిన్న పార్టీలతో జట్టు కడుతూ అధికారాన్ని నిలబెట్టుకున్న రాజకీయవేత్త మరొకరు లేరు. ఉన్నా, వారి సంఖ్య చాలా తక్కువ అని నిస్సంకోచంగా చెప్పవచ్చు. ఆయన రాజకీయ కసరత్తులు అపూర్వమైనవి. నితీశ్ తాజా రాజకీయ ప్రస్థానం ఆ అసాధారణ రాజకీయాలకు అంతిమంగా స్వస్తి వాక్యం పలికిం. ఇప్పుడు నితీశ్ పాట్నా అధికార నడవాలకు చాలా దూరంగా ఢిల్లీలోని పార్లమెంటుకు వెళ్లనున్నారు. రెండు దశాబ్దాల పాటు బిహార్ రాజకీయాలను నిర్దేశించిన ఘటనా ఘటన సమర్థుడు నితీశ్‌కుమార్. అయినా ఇప్పుడు ఆయన పాట్నాను వీడి న్యూఢిల్లీకి వెళ్లిపోక తప్పడం లేదు. బిహార్ నుంచి ఆయన నిష్క్రమణ లోగుట్టు ఏమైనప్పటికీ పాలక కూటమిలో అధికార సమతుల్యత నిర్ణయాత్మకంగా మారిపోయిం. మోదీ హయాంలో మాత్రమే ఇటువంటి మార్పులుచోటు చేసుకోవడం పరిపాటి. బిహార్‌లో అధికారాన్ని సంపూర్ణంగా స్వాధీనం చేసుకోవడమనే భారతీయ జనతా పార్టీకి చాలా కాలంగా సాధించలేని లక్ష్యంగా ఉండిపోయిం. జాతీయ స్థాయిలో అధికారాన్ని వరుసగా గెలుచుకుంటున్నప్పటికీ బిహార్‌లో మాత్రం అధికార కైవసం ఒక అసంపూర్ణ లక్ష్య సాధనగా మిగిలిపోయిం. రాజకీయాలు 'మండలీకరణ' అయిన నేపథ్యంలో అగ్రకులాల పార్టీ అనే ముద్ర నుంచి బీజేపీ బయటపడలేకపోవడం వల్లే బిహార్‌లో బీజేపీకి అధికారం దక్కడం అసాధ్యమైపోయిం. వెనుకబడిన తరగతుల వారి అభివృద్ధికి ముఖ్యమంత్రిగా నితీశ్ ఇతోధిక కృషి చేశారు. అదే సమయంలో భారతీయ జనతా పార్టీ బిహార్‌లో నిలదొక్కుకునేందుకూ బాగా తోడ్పడ్డారు. సుపరిపాలనను అందించడం ద్వారా తన పార్టీ సామాజిక పునాదులను పటిష్ఠ పరచుకోవడంలో సఫలమయ్యారు. ఒక ప్రాంతీయ నాయకుడిగా ఆయనకు లభించిన ప్రజాదరణ, గౌరవ ప్రతిపత్తులు బిహార్‌లో బీజేపీ ఎదుగుదలను ఒక విధంగా కట్టడి చేశాయని చెప్పవచ్చు. అయితే రోజులన్నీ నితీశ్‌కు అనుకూలంగా లేవు. అసెంబ్లీ లేదా లోక్‌సభకు ఎన్నికలు జరిగిన ప్రతిసారీ బిహార్‌లో బీజేపీకి లభించిన ఓట్ల, సీట్ల సంఖ్య పెరుగుదల విస్మరించలేని రాజకీయ వాస్తవంగా స్థిరపడిం. ఒకప్పుడు నితీశకుమార్ నాయకత్వంలోని జనతాదళ్ (యునైటెడ్)కు జూనియర్ భాగస్వామిగా ఉన్న బీజేపీ క్రమంగా ఎన్డీఏలో ఒక శక్తిమంతమైన పార్టీగా ప్రభవించిం. 2020 శాసనసభా ఎన్నికలలో జనతాదళ్(యు) కంటే ఎక్కువ సీట్లు బీజేపీ గెలుచుకున్న. ఈ విజయం బిహార్‌లో ఆ పార్టీకి ఒక మేలు మలుపు. నితీశ్‌కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగారు. బిహార్‌లో తమ పార్టీ సొంత కాళ్లపై నిలబడి అధికారాన్ని స్వాధీనం చేసుకోవాలనే బీజేపీ జాతీయ నాయకత్వ దీర్ఘకాలిక లక్ష్యం. కనుకనే జనతాదళ్ (యు) కంటే తమకు ఎక్కువ సీట్లు లభించినప్పటికీ నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించడం రాజకీయంగా తమకు శ్రేయస్కరం కాదని బీజేపీ నాయకత్వం గుర్తించిం. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, మహిళలలో ఆయనకు అపారమైన పలుకుబడి ఉన్న. ఇప్పుడు నితీశ్‌ను గౌరవప్రదంగా రాజ్యసభకు పంపించడం ద్వారా బీజేపీ ఏకకాలంలో రెండు లక్ష్యాలను సాధించిం. బిహార్ అధికార వ్యవస్థల్లో తన సంపూర్ణ ప్రాబల్యాన్ని నెలకొల్పుకోవడంలో సఫలమయిం. ప్రత్యక్ష ఘర్షణ, ఆకస్మిక విచ్ఛిన్నం తదితర గజిబిజి రాజకీయ పరిస్థితులు తలెత్తవలసిన అవసరం లేకుండానే తన ప్రాబల్యాన్ని సంపూర్ణంగా నెలకొల్పుకోగలిగిం. బిహార్‌లో బీజేపీ చాణక్యాన్ని ఒక మృదువైన రాజకీయ తిరుగుబాటుగా అభివర్ణించవచ్చు. భారత రాజకీయాలలో ఇటువంటి ఎత్తుగడలు కొత్తవేమీ కావు. వ్యూహాత్మక ఉపయుక్తతను కోల్పోయిన నాయకులు గౌరవప్రదంగా క్రియాశీల రాజకీయాల నుంచి నిష్క్రమించేందుకు అవకాశాలను కల్పించడం ఒక సంప్రదాయంగా వస్తోం. గవర్నర్లుగా లేదా పార్లమెంటరీ పదవులలో నియమితులు కావడం జరుగుతోం. బిహార్ ముఖ్యమంత్రి పదవి నుంచి నితీశ్ గౌరవప్రద నిష్క్రమణకు ఒక విస్తృత ప్రాధాన్యమున్న. దేశ రాజకీయాలలో అగ్రనాయక ద్వయంగా వెలుగొందుతోన్న నరేంద్ర మోదీ–– అమిత్ షాల రాజకీయ కార్యాచరణ శైలిని ఆ ఉదంతం పూర్తిగా ప్రతిబింబించిం. మోదీ––షాల శక్తిమంతమైన నాయకత్వం ఆలంబనతో బీజేపీ ఒక కేంద్రీకృత ఎన్నికల యంత్రాంగంగా పని చేస్తోం. విజయాలే లక్ష్యంగా ఎన్నికలలో పొత్తులకు ప్రాంతీయ పార్టీలను ఆహ్వానిస్తున్నారు. కొన్ని సందర్భాలలో అటువంటి పొత్తులు తప్పనిసరి కూడా. అయితే పొత్తు పెట్టుకున్న ప్రాంతీయ పార్టీలను శాశ్వత భాగస్వామ్య పక్షాలుగా బీజేపీ పరిగణించడం లేదు. ఆ పొత్తుల చరిత్ర ఒకే రీతిలో ఉంటోం. తొలుత ఒక కూటమిలో భాగస్వాములవుతారు. ఆ తరువాత కూటమిలోని పెద్ద పార్టీ సంస్థాగతంగా విస్తరిస్తుం. అంతిమంగా భాగస్వామ్య పక్షాల మధ్య అధికార సమతుల్యత మారుతుంది. ఫలితంగా పొత్తు పెట్టుకున్న భాగస్వామ్య పక్షాన్ని పక్కకు నెట్టివేస్తారు. అసోంలో ఏజీపీతోను, మహారాష్ట్రలో శివసేనతోను, గోవాలో ఎమ్‌జీపీతోను బీజేపీ పొత్తుల చరిత్ర పూర్తిగా ప్రస్తావిత ఘటనల క్రమాన్ని ప్రతింబిస్తుందనడం సత్యదూరం కాదు. ప్రాబల్య ప్రాభవాలను కోల్పోయిన ప్రాంతీయ పార్టీల స్థానంలో బీజేపీ బలపడి సుస్థిరమవడమే ఎల్లెడలా జరిగింది. ఒక విస్తృత ప్రశ్నను కూడా మనం తరచి చూడవలసిన అవసరమున్నది: బిహార్ అధికార రంగం నుంచి నితీశ్ నిష్క్రమించిన తీరు తెన్నులు జాతీయ పాలక కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాలకు ఎటువంటి సందేశాన్ని పంపుతున్నాయి? శక్తిమంతమైన ప్రాంతీయ రాజకీయ శక్తుల–– ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ, త్వరలో

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్



రాయల్ జర్నలిజం (కర్లపాలెం), మార్చి 14:మత సామరస్యానికి ప్రతీకగా, పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కర్లపాలెం మండల కేంద్రంలో వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదర సోదరీమణులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు, వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ రాజు స్వయంగా పాల్గొని, ముస్లిం సోదరులకు ప్రేమతో ఇఫ్తార్ విందును వడ్డించారు. అనంతరం వారితో కలిసి విందు ఆరగించారు. సేవలో సాటిలేని విధంగా వేగేశన ఫౌండేషన్ ముందుకు సాగుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా బాపట్ల నియోజకవర్గంలో వేగేశన ఫౌండేషన్ చేస్తున్న సేవలు అజరామరం. రాజకీయాలకు అతీతంగా, కేవలం సేవే పరమావధిగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ప్రతి ఏటా రంజాన్ మాసంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఇఫ్తార్ విందులను నిర్వహిస్తున్నారు. కర్లపాలెం మండలంలోని ముస్లిం సోదరుల పట్ల తనకున్న అపారమైన గౌరవాన్ని చాటుకుంటూ, వారి కోసం ప్రత్యేకంగా ఈ విందును ఏర్పాటు చేయడం ఒక పవిత్ర సంప్రదాయంగా మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి నిదర్శనం. కర్లపాలెం మండలంలోని ముస్లిం సోదరులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ అల్లాను ప్రార్థిస్తున్నాను. కులమతాలకు అతీతంగా అందరం కలిసిమెలిసి ఉండటమే వేగేశన ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం అని పేర్కొంటూ అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే పై ముస్లిం మత పెద్దల ప్రశంసల జల్లుఈ సందర్భంగా కర్లపాలెం మండలంలోని ప్రముఖ ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యే ని ఉద్దేశించి మాట్లాడుతూ... భావోద్వేగానికి లోనయ్యారు:నరేంద్ర వర్మ రాజు మాకు నాయకుడి కంటే ఎక్కువగా ఒక సొంత అన్నదమ్ముడిలా కనిపిస్తారు. పదవి ఉన్నా లేకపోయినా, గత కొన్ని దశాబ్దాలుగా మమ్మల్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్న ఏకైక వ్యక్తి ఆయన. వేగేశన ఫౌండేషన్ అనేది పేదవాడి ఆకలి తీర్చే అన్నపూర్ణ. ముస్లిం సోదరుల పట్ల ఆయన చూపిస్తున్న ఈ ఆత్మీయత ఆయన సంస్కారానికి నిదర్శనం. నియోజకవర్గ అభివృద్ధిపై ఆయనకున్న చిత్తశుద్ధి కర్లపాలెం ప్రజలందరికీ ఒక వరం. అల్లాహ్ ఆశీస్సులు ఆయనకు ఎప్పుడూ ఉంటాయి అని కొనియాడారు. అధికార గర్వం దరిచేరనీయకుండా, ఒక సామాన్య సేవకుడిలా స్వయంగా భోజనాలను వడ్డిస్తూ, ప్రతి ముస్లిం సోదరుడిని ఆత్మీయంగా పలకరించిన ఎమ్మెల్యే తీరు అక్కడి వారిని మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, మండల ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు.



# మానవ సేవయే మాధవ సేవ



**రాయల్ జర్నలిజం ( గిద్దలూరు) మార్చి 14 :**

ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్కాపురం పట్టణము కు చెందిన గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలోమదర్ థెరిసా జాతీయ సేవాపురస్కారం అందు కున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బాధ్యులు బి యస్. నారాయణ రెడ్డి అందుకున్న సందర్భంగా గిద్దలూరు పురపాలకశీ లోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలవారి ఆధ్వర్యంలో శనివారం నాడు అభినందన కార్యక్రమంనిర్వహించారు ఈకార్యక్రమంలో పాఠశాల వార్డెన్ రామయ్య పాల్గొని ప్రసంగిస్తూ మానవ సేవయే మాధవ సేవ లాభా పేక్ష ఆశించకుండా సేవే పరమావధిగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ బి యస్ నారాయణ రెడ్డి పదుగురుకి ఆదర్శంగా నిలవడం గొప్ప విషయంమని కొనియాడారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహితను పాఠశాల ఉపాధ్యాయలుమరియు విద్యార్థినులు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు అనంతరం ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇతరులకు సహాయ పడాలనే ఆలోచన రావడం ప్రతి మనిషిలోనూ గొప్ప విషయం అన్నారు బాలికలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను ఇరుగుపొరుగు వారిని గురువులను మెప్పించే విధంగా మనం సేవతోపాటు గుణం కూడా బాలికలకు రావాలన్నారు అప్పుడే మహిళలు ఇతరులచే గౌరవింప పడతారు అని తెలిపారు ఈనాటి బాలికలే రేపటి దేశానికి అత్యంత నారీమణులుగా శక్తివంతులుగా తయారు కావడానికి విద్య అనేది చాలా గొప్పది ఆ విద్య ఉంటే ఎన్నో రకాలుగా రాబోవు రోజులలో జీవితం అద్భుతంగా మలుచుకోవచ్చని తెలిపారు ఎలాంటి ఒడు దుడుకులకు లోను కాకుండా పదవ తరగతి పరీక్షల రాసి దిగ్విజయంగా ముందుకు నడవాలని అందరిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సూర్య పాత్రికేయులు నెమలిగుండం యువ ప్రగతి పథం సంస్థ వ్యవ స్థాపకులు సయ్యద్ ఫరూఖ్ శివాపురం హరికృష్ణ ఉపాధ్యాయులు విద్యార్థులు హాజరైనారు.

# ఇంకొల్లు లో కార్డన్ అండ్ సెర్చ్... 22 ద్విచక్ర వాహనాలు సీజ్

### 200 ఇళ్లలో తనిఖీలు -- ధ్రువపత్రాలు లేని 22 ద్విచక్ర వాహనాలు సీజ్



రాయల్ జర్నలిజం(ఇంకొల్లు) మార్చి 14: మాదకద్రవ్యాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా బాపట్ల జిల్లా పోలీసులు మెగా కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్ పర్యవేక్షణలో ఇంకొల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్ కంపెనీ క్వార్టర్స్‌లో శనివారం ఉదయం 'వజ్రపహర్' కార్యక్రమంలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టారు.ఇంకొల్లు సీఐ వై.వి. రమణయ్య ఆధ్వర్యంలో ఇంకొల్లు, చిన్నగంజాం, కారంచేడు పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, సర్కిల్ సిబ్బంది, జిల్లా ఈగల్ సెల్ సిబ్బంది ఈ మెగా తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్ క్వార్టర్స్‌లోని సుమారు 200 ఇళ్లలో పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ప్రతి అంశాన్ని అన్ని కోణాల్లో పరిశీలిస్తూ జల్లెడ పట్టారు.ఈ తనిఖీల్లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని 22 అనుమానిత ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంకొల్లు ఎస్ఐ జి. సురేష్, చిన్నగంజాం ఎస్ఐ రమేష్, కారంచేడు ఎస్ఐ ఖాదర్ భాషా, సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది, జిల్లా ఈగల్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.



# క్యు ఆర్ స్కాన్ మాయాజాలం... పెట్రోల్ బంక్ ఉద్యోగిని మోసం చేసిన వ్యక్తి అరెస్ట్...

రాయల్ జర్నలిజం(కర్లపాలెం) మార్చి 14: క్యు ఆర్ కోడ్ స్కాన్ చేసి డబ్బులు పంపుతున్నట్లు నటించి పెట్రోల్ బంక్ ఉద్యోగిని నుంచి నగదు తీసుకుని మోసం చేసిన వ్యక్తిని కర్లపాలెం పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి మోసం చేసిన ?5,000 నగదును స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పెరలి గ్రామానికి చెందిన ఉప్పలపాటి సుజాత (భర్త రత్నరాజు) కర్లపాలెం లోని హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో ఉద్యోగిగా పనిచేస్తోంది. ఫిబ్రవరి 28న మధ్యాహ్నా సమయంలో గుర్తుతెలియని వ్యక్తి అక్కడికి వచ్చి తన ఖాతాలో డబ్బులు ఉన్నాయని, స్కానర్ ద్వారా డబ్బులు పంపుతానని చెప్పాడు.




ఈ మేరకు పిర్యాదుదారు స్కానర్ చూపించగా నిందితుడు తన ఫోన్ ద్వారా క్యు ఆర్ కోడ్ స్కాన్ చేసి డబ్బులు పంపినట్లు నటించాడు.అనంతరం "డబ్బులు పంపాను" అని చెప్పి పిర్యాదుదారుడి వద్ద నుంచి ?5,000 నగదు తీసుకుని అక్కడి నుంచి వెళ్లిపోయాడు. కొంతసేపటికి ఖాతాలో డబ్బులు జమ కాలేదని గ్రహించిన సుజాత నిందితుడిని వెంబడించినా అతను పరారయ్యాడు. ఈ ఘటనపై కర్లపాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా నిందితుడు షేక్ కాలేషా (35), అత్తూర్ గ్రామం, ఉంగుటూరు మండలానికి చెందినవాడని గుర్తించారు. మార్చి 14 ఉదయం కర్లపాలెం ఐలాండ్ సెంటర్ వద్ద అతడిని పోలీసులు అరెస్ట్ చేసి, మోసం చేసిన ?5,000 నగదును స్వాధీనం చేసుకున్నారు.

# నామన శివన్నారాయణ ఆధ్వర్యం లో ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు
- ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు, బ్రెడ్ పంపిణీ: చలివేంద్రాల్లో మజ్జిగ అందజేత



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 14: జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయము వద్ద జెండాను ఆవిస్కరించి పార్టీ కార్యకర్తలు, అభిమానులు తో భారీ కేక్ కట్ ను చేశారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు బాపట్ల లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివన్నారాయణ మాట్లాడుతూ వెంకట శివ నారాయణ జెండాను ఆవిష్కరించి కట్ చేశారు ఈ సందర్భంగా నా మనసు మాట్లాడుతూ 150 మంది తో ప్రారంభమైన జనసేనపార్టీ నేడు 15 లక్షలపై చిలుకు ఉద్యమి సభ్యత్వలతో దూసుకుపోతుందని అన్నారు. ప్రతి కార్యకర్త బాగుండాలన్న ఉద్దేశంతో తమ నాయకుడు ప్రతి సభ్యునికి భీమ ఏర్పాటు చేశారని కొనియాడారు. ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు వీర మహిళలు మరింత ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కోరారు. అనంతరం పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న రోగులకు, గర్భిణీ స్త్రీలకు బ్రెడ్‌లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం జనసైనికుడు కామిశెట్టి సాయిబాబు ఆధ్వర్యంలో గడియార స్తంభం, పాత బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాల్లో ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిట్లవానిపాలెం మండల అధ్యక్షుడు హుస్సేన్ బేగ్ (దాదా), ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ సభ్యురాలు మరియు బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యురాలు జిడుగు విజయ మాదురి, పార్టీ నాయకురాలు గోపాలం లక్ష్మీకళ, యాజలి కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఇకుర్తి చక్రపాణి, ,రాజు ఖాజీపాలెం చైర్మన్ మెండు శివపార్వతి కిషోర్, నంగనం సుబ్బరాజు, పోలేరమ్మ తల్లి దేవస్థానం ముఖ్య కార్యదర్శి రాగం శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా వీరమహిళలు నామన అశ్విని, ఉస మాధవి, ఆకిశెట్టి నాగమల్లేశ్వరి, కామిశెట్టి




సాయిబాబు, షేక్ మున్నా, ఇమడాబత్తుని సుధాకర్ నాయుడు, చల్లపల్లి ఏసోబు, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు తదితర జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి పుష్పయాగం

## ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శాంతి కల్యాణం - పురవీధుల్లో ఉత్సవ మూర్తుల ఊరేగింపు



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 14:
బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న "శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి" వారి ఆలయంలో 55వ ప్రతిష్ట మహోత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. మహోత్సవాలలో భాగంగా శనివారం ఉదయం స్వామివారికి శాంతి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సభాపతి, బాపట్ల మాజీ శాసనసభ్యులు కోనా రఘుపతి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య శాంతి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. సాయంత్రం స్వామివారికి పుష్పయాగాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులను పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. భక్తులు హారతులు పట్టి, గోవింద నామస్మరణలతో స్వామివారిని ఆహ్వానించారు. అలాగే మహిళలు కోలాటం నిర్వహించి భక్తి గీతాల మధ్య ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తి బృందాలు భజనలు చేస్తూ ఊరేగింపును మరింత ఆధ్యాత్మిక




వాతావరణంలో నిర్వహించాయి. ఆలయ పరిసరాల్లో భక్తులతో కిటకిటలాడగా, స్వామివారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ మహోత్సవ కార్యక్రమాలలో ఆలయ నిర్వాహకులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బాపట్లలో చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

## అక్షయ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ప్రజలకు చల్లని మజ్జిగ, తాగునీరు




రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 14: వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని బాపట్ల పట్టణంలోని గడియార స్తంభం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరెంద్రవర్మ రాజు ప్రారంభించారు. జనసేన పార్టీ నాయకులు సాయి సహకారంతో అక్షయ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రయాణికులు, కార్మికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారని తెలిపారు. అలాంటి సమయంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు చల్లని తాగునీరు, మజ్జిగ అందించడం మంచి సేవా కార్యక్రమమని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను ముందుకు తీసుకువస్తున్న సేవా సంస్థలు, యువకులు అభినందనీయులని అన్నారు. బాపట్ల పట్టణంలో రోజూ వందలాది మంది ప్రయాణికులు గడియార స్తంభం, పాత బస్టాండ్ ప్రాంతాల గుండా ప్రయాణిస్తుంటారని, వారికి చలివేంద్రం ద్వారా ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీకి చెందిన నాయకులు, కార్యకర్తలు



పాల్గొన్నారు. స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని అభినందించారు.

# "జిల్లాలో గ్యాస్ కొరత లేదు... అసత్య ప్రచారాలను నమ్మొద్దు"

రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 14: ఇరాన్--ఇరాక్ యుద్ధం నేపథ్యంలో జిల్లాలో గ్యాస్ నిల్వలు తగ్గిపోయాయని, ధరలు పెరుగుతున్నాయన్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట తెలిపారు. జిల్లాలో గృహ వినియోగదారులకు ఎల్పీజీ గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేశారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో జిల్లా పౌర సరఫరాల అధికారి జమీర్ భాషా, వివిధ ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, గ్యాస్ డీలర్లతో గ్యాస్ నిల్వలు, ధరలు, సరఫరా పరిస్థితులపై జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ వినియోగదారులు గ్యాస్ కోసం ఎలాంటి ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదని తెలిపారు. అవసరానికి తగినన్ని గ్యాస్




నిల్వలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ సమయంలో తప్పనిసరిగా ఓటీపీ ద్వారా మాత్రమే సిలిండర్ స్వీకరించాలని వినియోగదారులకు సూచించారు. సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, గురుకుల పాఠశాలలు, వైద్య విద్యాసంస్థలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం లేదా అక్రమంగా విక్రయించడం జరిగితే నిత్యవసర సరుకుల చట్టం--1955 కింద కేసులు నమోదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ బుకింగ్ లేదా డెలివరీలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ మొబైల్ నంబర్ 94932 47765 కు సోమవారం నుంచి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు, సీఎస్‌డీటీలు, వివిధ ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, గ్యాస్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర దండక స్తోత్రకుల సంఘం నూతన కమిటీ ఏర్పాటు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 14:
శ్రీ చౌడేశ్వరీ దేవి దేవాంగ కుల రాష్ట్ర దండక స్తోత్రకుల సంఘం నూతన కమిటీ ఏర్పాటు శనివారం మండలంలోని దేశాయిపేట పంచాయతీ నీలకంఠపురంలోని శివాలయంలో జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా గుత్తి ధనుంజయరావు, ఉపాధ్యక్షులుగా గుంటూరు బ్రహ్మం, ప్రధాన కార్యదర్శిగా కర్ణ బాబా (కరిముల్లా), సహాయ కార్యదర్శిగా కర్ణ వెంకటేష్, కోశాధికారిగా బొడ్డు ఓంకార్, గౌరవ అధ్యక్షులుగా విశ్వంభరానందగిరి స్వామిజీ, బండారు మల్లిఖార్జునరావు, బొడ్డు రుద్రకుమార్, గౌరవ సలహాదారులుగా నాపా బాలసుబ్రహ్మణ్యం, బళ్ళ నాగ హటకేశ్వరరావు, కోయగూర లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్రంలోని దండక స్తోత్రకులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మకు ఆహ్వానం

## అమరావతి శాఖమూరు పార్కులో 58 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 14: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతిలో ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేసన నరెంద్రవర్మ రాజు ని బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా అమరావతిలోని శాఖమూరు పార్కులో నూతనంగా ఏర్పాటు చేసిన 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని మార్చి 16వ తేదీ ఉదయం 10 గంటలకు ఘనంగా ఆవిష్కరించనున్నట్లు వారు తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా తుళ్లూరు --పెద్దపరిమి రోడ్డులోని శాఖమూరు పార్కులో ఈ విగ్రహాన్ని ప్రతిష్టించామని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం నేతలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర చరిత్రలో అమరజీవి చేసిన త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కోళ్ళపూడి వెంకటేశ్వర కుమార్, కమిటీ సభ్యులు కోళ్ళపూడి శివన్నారాయణ, గాదంశెట్టి వెంకటేశ్వర్ గుప్తా పాల్గొన్నారు.

# ప్రపంచ అభ్యుదయ భావాల తత్వవేత్త కారల్ మార్క్స్



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 14:
జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో సమకాలీన గల్ఫ్ యుద్ధం నేపథ్యంలో ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అని కోరుతూ కార్ల్ మార్క్స్ 143వ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలోని బెస్తపాలెంలో శనివారం నిర్వహించి ఆయనకు ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ అభ్యుదయ భావాల తత్వవేత్త కారల్ మార్క్స్ అని, తాత్విక భావజాలాన్ని కార్ల మార్క్స్ 150 సంవత్సరాల క్రితం తన గ్రంథాలలో వెలిబుచ్చిన అభిప్రాయాలు నేడు కళ్ళ ముందు కనపడుతున్నాయన్నారు. రెండు ప్రపంచ యుద్ధాల అనుభవాలు మన దగ్గర ఉన్నప్పటికీ నేడు అమెరికా సామ్రాజ్యవాదం మరోప్రపంచ యుద్ధానికి తెర తీయడం చాలా ప్రమాదకరమని, ఐక్యరాజ్యసమితిని నిర్వీర్యం చేసి ప్రపంచాన్ని తన చెప్పుచేతుల్లో ఉంచుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భావిస్తున్నారని, ప్రపంచాన్ని మరోసారి యుద్ధాల మంటల్లో కాలిపోతుంది ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా చేపట్టిన దాడులు, వెనిజులా అధ్యక్షుడు మధురో అపహరణ, గల్ఫ్ దేశాలపై, ఆయిల్ నిక్షేపాలపై పెత్తనం కోసం ప్రారంభమైన ఈ యుద్ధం ప్రపంచంలో అన్ని దేశాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రమాదకరంగా మారిపోయిందన్నారు. కార్ల మార్క్స్ తన కమ్యూనిస్టు మేనిఫెస్టో, పెట్టుబడి, జర్మన్ తత్వశాస్త్ర పరిశీలన వంటి గ్రంథాలలో ప్రస్తుత పెట్టుబడిదారీ వ్యవస్థ తన మరణ శాసనం తానే రాసుకుంటుంది అన్నారు. ప్రస్తుత ప్రపంచంలో కూడా పెట్టుబడుల కోసం, ప్రకృతి వనరుల కోసం అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచంలో యుద్ధాలకు తెరలేపడం వంటిదని, అనాటి కార్ల మార్క్స్ ప్రపంచ కార్మికులారా ఏకం కండి అని తెలిపారన్నారు. కార్యక్రమంలో పాలెపు కనకమోహనరావు, పల్లపోలు నాగమనోహర లోహియా, అచ్చుల నాగేశ్వరరావు, ఏ. శివశంకర్, బి. కోటేశ్వరరావు, శివకుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఆశ్రమ వృద్ధులకు అన్నదానం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 13: జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చీరాల నియోజకవర్గ జనసేన నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని దేశాయిపేట పంచాయతీ నీలకంఠపురం నదలి అనాథ వృద్ధ శరణాలయ వృదులకు శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీమ్ 99 ప్రతినిధులు పాలెపు సురేష్, యన్నం రాము, శ్రీనివాసరావు, జనసేన పార్టీ వేటపాలెం మండల అధ్యక్షులు డా. ఉగ్గిరాల మార్కండేయులు, నాగేశ్వరావు, కనపర్తు రామారావు, సభ్యులు, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

# వైభవంగా జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 14:
జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలనుసారం జనసేన పార్టీ చీరాల నియోజకవర్గ పరిశీలికులు, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ మెంబర్ అలా అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం వేటపాలెంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా స్థానిక రావూరు రోడ్డు వద్ద గల ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం దేశాయిపేట పంచాయతీ ఆమోదగిరిపట్నంల్లోని చీరాల నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంకు ర్యాలీగా చేరుకుని పార్టీ జండా ఆవిష్కరించారు. అనంతరం అనిల్ కుమార్ మాట్లాడుతూ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ కార్యాలయంలోను, చీరాల పట్టణ వాడరేవు బస్టాండ్ వద్ద ఉన్న జనసేన దిమ్మ వద్ద ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణను, ఏరియా హాస్పిటల్ నందు బాలింతలకు పండ్లు వితరణ చేయడంతో పాటు, కొత్తపేట గ్రామం నందు ఏర్పాటుచేసిన జనసేన దిమ్మ వద్ద జండా ఆవిష్కరణతో పాటు తోటవారిపాలెం వద్ద జనసేన జెండా ఆవిష్కరణ, ఏర్పాటు చేసిన సభతో ఈ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగినవి అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గంలో వివిధ హోదాలో ఉన్నటువంటి నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెం ప్రజా వైద్యశాలను అకస్మిక తనిఖీ చేసిన గూడూరి ఎరిక్షన్ బాబు



రాయల్ జర్నలిజం (యర్రగొండపాలెం) మార్చి 14 :యర్రగొండపాలెం పట్టణంలోని స్థానిక ప్రజా వైద్యశాలను యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జీ లిగూడూరి ఎరిక్షన్ బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను స్వయంగా కలుసుకొని వారి ఆరోగ్య పరిస్థితులు, అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయో వివరంగా విచారించి, అవసరమైన సేవలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు.అలాగే ఆసుపత్రిలోనీ జనరల్ వార్డ్, డయాలసిస్ విభాగం, క్యాజువాలిటీ, రక్త పరీక్ష ల్యాబ్, పరిశుభ్రత, వైద్య సదుపాయాలు వంటి విషయాలను కూడా పరిశీలించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, రోగులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసిన విద్యాశాఖ

రాయల్ జర్నలిజం ( ఒంగోలు) మార్చి 14 :

పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాధికారి సి.వి.రేణుక తెలిపారు. విద్యాశాఖ అదనపు సంచాలకులు, జిల్లా పరిశీలకులు ఏ.సుబ్బారెడ్డి, పరీక్షల నిర్వహణ విభాగ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావులతో కలిసి శనివారం ఒంగోలు సంతపేటలోని డి.ఆర్.ఆర్.ఎం. ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీటికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈనెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు రెగ్యులర్ విభాగ పరీక్షలు, 16వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. రెగ్యులర్ పబ్లిక్ పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు, ఓపెన్ స్కూల్ పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉంటాయని తెలిపారు. ఇవి విద్యాపరమైన పరీక్షలు కాబట్టి 30 నిమిషాలు ఆలస్యమైనా కేంద్రంలోకి విద్యార్థులను అనుమతిస్తామన్నారు. ఉమ్మడి జిల్లాలో పరీక్ష కేంద్రాల్లో విద్యుత్, త్రాగునీరు, వైద్య శిబిరాలు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి మౌలిక వసతులు కల్పించామన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం తగిన రవాణా సౌకర్యం కల్పించామని, ఆర్టీసీ బస్సులలో వెళ్లే విద్యార్థులు హాల్ టికెట్ చూపిస్తే ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం ఉందన్నారు. హాల్ టికెట్ పై ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా పరీక్ష కేంద్రాన్ని గుర్తించవచ్చు అన్నారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ సెంటర్ లను మూసివేయిస్తామని, పోలీసుల ద్వారా అవసరమైన బందోబస్తు కల్పించేలా చర్యలు తీసుకున్నామన్నారు.

**పరీక్షల నిర్వహణ ఇలా...**

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రెగ్యులర్ పబ్లిక్ పరీక్షలకు మొత్తం 28,632 మంది విద్యార్థులు హాజరవుతారు. వీరిలో రెగ్యులర్ విభాగంలో 14,289 మంది బాలురు, 14,312 మంది బాలికలు ఉన్నారు. ప్రైవేట్ విభాగంలో 21 మంది బాలురు, పదిమంది బాలికలు ఉన్నారు.



ఓపెన్ స్కూల్ సొసైటీ నుంచి రెగ్యులర్ మరియు ఒకసారి ఫెయిల్ అయిన వారు 1144 మంది ఉన్నారు. వీరిలో 823 మంది బాలురు, 321 మంది బాలికలు పరీక్షలు రాస్తారు.

ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్షల కోసం 165 సెంటర్లను, ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల కోసం 14 సెంటర్లను ప్రభుత్వం కేటాయించింది.

పబ్లిక్ పరీక్షలు ముగిశాక ఒంగోలులోని డిఆర్ఆర్ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏప్రిల్ నాలుగవ తేదీ నుంచి 13వ తేదీ వరకు స్పాట్ వాల్యుయేషన్ ఉంటుంది.

# ఏపీలో వంట గ్యాస్ కష్టాలు.. మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి :పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల చమురు సరఫరాకు అంతరాయం ఏర్పడి గ్యాస్ కొరత నెలకొన్న నేపథ్యంలో ఏపీ సీఎం చంద్రబాబు కీలక సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో డొమెస్టిక్ గ్యాస్ కొరత రాకుండా ఉండాలని మంత్రుల సబ్ కమిటీని ఆదేశించారు. కేంద్రంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ.. ప్రజలకు వంట గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు.ఇరాన్-ఇజ్రాయెల్ వార్, పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా చమురు సరఫరాలో అంతరాయం ఏర్పడింది. దీని కారణంగా మన దేశంలోనూ డిమాండ్‌కు తగినట్లు కమర్షియల్ గ్యాస్ దొరకని పరిస్థితి. దీంతో చాలా రాష్ట్రాల్లో హోటళ్లు మూసేశారు. ఇక ప్రజలు సాధారణంగా వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల సరఫరా విషయంలోనూ ఆందోళన నెలకొంది. సరిపడా నిల్వలు ఉన్నాయని కేంద్రం చెబుతున్నా.. ప్రజలు మాత్రం వంట గ్యాస్ దొరుకుతుందో లేదోనని భయాందోళనలకు గురవుతున్నారు. ముందస్తు బుకింగ్‌లు చేస్తున్నారు. ఏపీలోనూ వంట గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులకు దిశానిర్దేశం చేశారు.ప్రస్తుతం ఏపీలో గ్యాస్ సరఫరా పరిస్థితిపై పలువురు మంత్రులతో సీఎం చంద్రబాబు ఇవాళ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ప్రస్తుత పరిస్థితిపై మంత్రి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. గ్యాస్ సరఫరా అంశంపై మంత్రుల సబ్‌కమిటీ ఏర్పాటు కాగా.. ఈ కమిటీ నేడు సమావేశం కానున్నట్లు ఆయన సీఎం చంద్రబాబుకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా అవసరమైన చర్యలను పూర్తిస్థాయిలో తీసుకోవాలని సీఎం మంత్రులకు సూచించారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం రాకుండా కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని మంత్రులను దిశానిర్దేశం చేశారు.అదేవిధంగా హోటళ్లు సహా సంబంధిత భాగస్వామ్య వర్గాలతో చర్చలు జరిపాలని.. వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇక ఎల్పీజీ గ్యాస్ ధరల పెంపుపై వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు. ఆయిల్ కంపెనీల నుంచి అందిన సమాచారం మేరకు డొమెస్టిక్ ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ధరపై అదనంగా రూ.60లు, కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరపై అదనంగా రూ.115లు పెంచినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల వద్ద తగినంత గ్యాస్ నిల్వలు ఉన్నందున గ్యాస్ వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అంటున్నారు. అవసరానికి మించి అదనపు బుకింగ్స్ చేయకుండా వినియోగదారులు సహకరించాలని కోరుతున్నారు.

# మెట్రోతో కలిసి ర్యాపిడో.. గుమ్మం నుంచి గమ్యం దాకా, సమగ్ర రవాణా దిశగా అడుగులు

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో మెట్రో-ర్యాపిడో భాగస్వామ్యం సమగ్ర రవాణా వ్యవస్థకు ఆదర్శంగా నిలిచింది. ఇంటి నుంచి మెట్రో స్టేషన్‌కు, అక్కడి నుంచి గమ్యస్థానానికి చేరవేసే 'లాస్ట్ మైల్ కనెక్టివిటీ'లో ర్యాపిడో కీలక పాత్ర పోషిస్తోంది. రోజుకు 1.5 లక్షల మంది మెట్రో ప్రయాణికులు ఈ సేవలు వాడుతున్నట్లు గణంకాలు చెబుతున్నాయి. సుమారు 5.4 లక్షల మందికి ఉపాధి కల్పిస్తూ.. డిజిటల్ టికెటింగ్ ద్వారా ప్రజారవాణాను ఈ వ్యవస్థ మరింత సులభతరం చేసింది.హైదరాబాద్ మహా నగరంలో ప్రజారవాణా వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోంది. ముఖ్యంగా మెట్రో రైలు సేవలతో బైక్ ట్యాక్సీ అగ్రిగేటర్ 'ర్యాపిడో' కుదుర్చుకున్న వ్యూహాత్మక భాగస్వామ్యం ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందిస్తోంది. ఇంటి ముందే బైక్ ఎక్కి మెట్రో స్టేషన్‌కు చేరుకోవటం, మళ్ళీ మెట్రో దిగాక గమ్యస్థానానికి వెళ్లడం వంటి ఫస్ట్ అండ్ లాస్ట్ మైల్ కనెక్టివిటీలో ర్యాపిడో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో మెట్రోలో నిత్యం ప్రయాణించే 4.28 లక్షల మందిలో.. దాదాపు 1.5 లక్షల మంది తమ ప్రయాణ అవసరాల కోసం బైక్ లేదా ఆటో సేవలపైనే ఆధారపడుతున్నారు.నగరంలో రోజుకు సుమారు 10 లక్షలకు పైగా రైడ్లు నమోదవుతుంటే.. అందులో ర్యాపిడో ఒక ప్రధాన డిజిటల్ భాగస్వామిగా నిలుస్తోంది. ముఖ్యంగా ఉదయం ఆఫీసులకు వెళ్లే సమయంలో, సాయంత్రం కాలేజీలు ముగిసే రద్దీ వేళల్లోనే దాదాపు 50 శాతం ప్రయాణాలు ర్యాపిడో ద్వారానే జరుగుతున్నాయి. ఇది కేవలం ఒక ప్రైవేట్ రవాణా సేవగానే కాకుండా.. నగర మౌలిక సదుపాయాల్లో ఒక అంతర్భాగంగా మారిపోయింది. ప్రయాణికులు యాప్ ద్వారా బైక్ బుక్ చేసుకోవడమే కాకుండా.. రోజుకు సుమారు 30 వేల మెట్రో టిక్కెట్లు కూడా ఇదే ప్లాట్‌ఫామ్ ద్వారా కొనుగోలు చేస్తుండటం గమనార్హం.మరోవైపు.. ఈ వ్యవస్థ కేవలం ప్రయాణికులకే కాకుండా లక్షలాది మంది యువతకు ఉపాధి మార్గంగా మారింది. హైదరాబాద్‌లో ప్రస్తుతం 5.4 లక్షల మందికి పైగా రైడర్లు ఉన్నారు. పనితీరు, సమయాన్ని బట్టి ఒక్కో రైడర్ రోజుకు రూ. 3 వేల నుంచి రూ. 4 వేల వరకు సంపాదించే అవకాశం ఉందని సంస్థ ప్రతినిధులు వెల్లడిస్తున్నారు. ఇది గిగ్ ఎకానమీలో భాగంగా వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తోందని చెబుతున్నారు. సంపాదనతో పాటు పనిలో



వెసులుబాటు ఉండటం వల్ల నిరుద్యోగులు, విద్యార్థులు కూడా ఈ రంగాన్ని ఉపాధిగా ఎంచుకుంటున్నారని చెబుతున్నారు.సమగ్ర రవాణా దిశగా సాగుతున్న ఈ ప్రయాణంపై ర్యాపిడో సహ వ్యవస్థాపకులు పవన్ గుంటుపల్లి ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకే వేదికపై మల్టీ మోడల్ రవాణా మెట్రో ం బైక్ ం ఆటో అందుబాటులోకి రావడం వల్ల ప్రజలు సొంత వాహనాల కంటే ప్రజారవాణా వైపు ఎక్కువగా మొగ్గు చూపుతారని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడమే కాకుండా.. కాలుష్యం కూడా అదుపులోకి వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. సాంకేతికతను జోడించి రవాణాను సులభతరం చేయడం ద్వారా హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయి రవాణా ప్రమాణాలకు చేరువవుతోందని చెబుతున్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# అలా కాదు.. సరిగ్గా వేసుకో.. భార్య ఉరి వేసుకుంటుంటే నవ్వుతూ వీడియో తీసిన భర్త



అమరావతి :వైఎస్సార్ కడప జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్య గదిలో ఉరి వేసుకునేందుకు ప్రయత్నిస్తూ ఉంటే.. ఆపాల్సింది పోయి.. ఓ భర్త నవ్వుతూ కిటికీలో నుంచి వీడియో తీశాడు. సరిగ్గా వేసుకో.. అలా కాదంటూ.. ఉచిత సలహాలు కూడా అందించాడు. భార్య తనను బెదిరించేందుకు ఇలా చేస్తోందని అనుకున్నాడేమో తెలియదు కానీ.. అతని కారణంగా ఓ నిండు ప్రాణం పోయింది. ఆ ఇల్లాలు ఉరివేసుకుని ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన కడప జిల్లా రాజంపేటలో చోటుచేసుకుంది.వైఎస్సార్ కడప జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. భార్య కోపంతో ఉరివేసుకునేందుకు ప్రయత్నిస్తుంటే.. ఆపాల్సిన భర్త, సరిగ్గా వేసుకో అంటూ ఉచిత సలహాలు ఇస్తూ కిటికీలో నుంచి వీడియో తీసిన అమానుష ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో పాపం ఆ అమాయకపు ఇల్లాలు.. ఉరివేసుకుని ప్రాణాలు కోల్పోయింది. కడప జిల్లా రాజంపేట మండలంలోని బోయినపల్లికి చెందిన శ్రీరామ్ శ్రీనివాస్ అనే వ్యక్తి.. రైల్వేలో లోకో పైలెట్‌గా పనిచేస్తున్నారు. శ్రీనివాస్‌కు కృష్ణవేణితో కొన్ని సంవత్సరాల క్రితం పెళ్లి జరిగింది. కొన్ని రోజులు వీరి కాపురం సజావుగానే సాగింది. అయితే ఈ మధ్యకాలంలో దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే గురువారం ఉదయం శ్రీనివాస్, కృష్ణవేణి దంపతుల మధ్య గురువారం మరోసారి గొడవ జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన కృష్ణవేణి ఆత్మహత్యకు యత్నించారు. గది తలుపులకు గడియ పెట్టుకున్న కృష్ణవేణి.. ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించారు. అయితే ఈ సమయంలో ఆమెను కాపాడాల్సిన భర్త శ్రీనివాస్.. అత్యంత పైశాచికంగా వ్యవహరించాడు. భార్య ఉరివేసుకుంటున్న దృశ్యాలను కిటికీ నుంచి వీడియో తీయటం ప్రారంభించారు. అంతటితో ఆగకుండా ఉరి ఎలా వేసుకోవాలనే దానిపై భార్యకు కిటికీలో నుంచి ఉచిత సలహాలు అందించారు. ఈ విషయం మొత్తం తన సెల్‌ఫోన్‌లో రికార్డు చేశాడు. భర్త చేసిన పనితో మరింత మనస్తాపానికి గురైన కృష్ణవేణి ఉరి వేసుకుని ప్రాణాలు తీసుకుంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనాస్థలికి చేరుకుని, తలుపులు బద్ధలు కొట్టారు. అయితే అప్పటికే కృష్ణవేణి ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు కృష్ణవేణి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. శ్రీనివాస్ అలా వీడియో తీయటం వెనుక కారణాలను ఆరా తీస్తున్నారు. భార్య ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించారా అనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నారు. అయితే శ్రీనివాస్ తీసిన వీడియో ఎలాగో బయటపడింది. సోషల్ మీడియాలో వైరల్ కావటంతో.. నెటిజన్లు మండిపడుతున్నారు. భార్య ఉరివేసుకుంటూ ఉంటే.. కాపాడాల్సింది పోయి ప్రోత్సహిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మరోవైపు శ్రీనివాస్‌కు ఇది రెండో వివాహమని.. మొదటి భార్య రైలు కింద పడి ఆత్మహత్య చేసుకుందని.. కృష్ణవేణి కుటుంబసభ్యులు చెప్తున్నారు. ఆ విషయాన్ని దాచి కృష్ణవేణిని రెండో పెళ్లి చేసుకున్నాడని.. నిత్యం వేధించేవాడని చెప్తున్నారు.

# అగ్రివర్సిటీ పీజీ, పీహెచ్‌డీలకు స్టైపెండ్ పెంపు.. రూ.7 వేలను రూ.15 వేలకు..!



హైదరాబాద్:ఆచార్య జయశంకర్ వ్యవసాయ వర్సిటీలో విద్యార్థుల దీక్ష ఫలించింది. పీజీ విద్యార్థుల స్టైపెండ్‌ను రూ.5 వేల నుంచి రూ.12 వేలకు, పీహెచ్‌డీ స్కాలర్లకు రూ.7 వేల నుండి రూ.15 వేలకు పెంచుతూ వీసీ అల్దాస్ జానయ్య హామీ ఇచ్చారు. ఈ నెల 16న విద్యార్థుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నారు. ప్రభుత్వం, వర్సిటీ యాజమాన్యం సానుకూలంగా స్పందించడంతో విద్యార్థులు తమ నిరవధిక దీక్షను విరమించారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ వర్సిటీ పరిధిలోని 11 కళాశాలల్లో పీజీ, పీహెచ్‌డీ స్కాలర్లకు గుడ్‌న్యూస్. స్టైపెండ్ పెంచి ఈ నెల 16న విద్యార్థుల ఖాతాల్లో జమ చేస్తామని వర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య హామీ ఇచ్చారు. దీంతో స్టైపెండ్ పెంపు కోసం విద్యార్థులు చేపట్టిన నిరవధిక దీక్షను విరమించారు. పీజీలకు ప్రస్తుతం రూ.5 వేలు స్టైపెండ్ ఉండగా దానిని రూ.12 వేలకు, పీహెచ్‌డీలకు ఉన్న రూ.7 వేల స్టైపెండ్‌ను రూ.15 వేలకు పెంచుతామన్నారు. వీటిని 2025 ఆగస్టు నుంచి వర్తింపజేస్తామని వీసీ జానయ్య తెలిపారు. స్టైపెండ్ పెంచాలని కోరుతూ విద్యార్థులు చేపట్టిన నిరవధిక దీక్ష శుక్రవారానికి రెండో రోజు చేరింది. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దీక్షలో పాల్గొన్నారు. విద్యార్థులకు సంఘీభావం తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం విద్యార్థులతో ఫోన్‌లో మాట్లాడి సంపూర్ణ మద్దతు తెలిపారు. అంతకు ముందు దీక్షపై ప్రభుత్వం స్పందించనందుకు విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. వర్సిటీ భవనంపైకి ఎక్కిన కొందరు విద్యార్థులు సమస్యలను పరిష్కరించకపోతే కిందకు దూకుతామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో అగ్రివర్సిటీ వీసీ జానయ్య విద్యార్థులతో ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం సెక్రటేరియట్ వెళ్లి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి సమస్య తీవ్రతను వివరించారు. విద్యార్థుల డిమాండ్ మేరకు స్టైపెండ్ పెంపుదలకు పాలకమండలి తీర్మానించిందని, సొంత వనరులతో పెంచిన స్టైపడ్ అమలు చేస్తామని అందుకు సంబంధించిన దస్త్రానికి ఆమోదం తెలిపాలని కోరారు. వారు సుముఖత వ్యక్తం చేయడంతో వీసీ వర్సిటీకి వచ్చి విద్యార్థులకు విషయం చెప్పారు. 2025 ఆగస్టు నుంచే వర్తింపజేసేలా స్టైపెండ్ పెంపుపై హామీ ఇచ్చారు. ఈ నిర్ణయంతో పీజీ విద్యార్థుల స్టైపెండ్ ప్రస్తుతం ఉన్న రూ. 5,000 నుంచి రూ. 12,000కు, అలాగే పీహెచ్‌డీ స్కాలర్ల స్టైపెండ్ రూ. 7,000 నుంచి రూ. 15,000కు పెరగనుంది. వర్సిటీ పరిధిలోని 11 కళాశాలల్లో ఉన్న వందలాది మంది పరిశోధక విద్యార్థులకు భారీ ఆర్థిక ఊరట లభించనుంది.

# చర్లపల్లి నుంచి కామాఖ్య ఆలయానికి అమృత్ భారత్ రైలు.. తక్కువ ఛార్జీలతో ప్రారంభించిన మోదీ



అమరావతి :తెలుగు రాష్ట్రాలకు మరో అమృత్ భారత్ ఎక్స్?ప్రెస్ రైలు అందుబాటులోకి వచ్చింది. చర్లపల్లి నుంచి కామాఖ్య ఆలయం మధ్య నడిచే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రధాని మోదీ జెండా ఊపి ప్రారంభించారు. స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లతో నడిచే ఈ అమృత్ భారత్ రైలు.. తక్కువ ఛార్జీలతో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చనుంది. ఈ రైలు చర్లపల్లిలో ప్రారంభమై.. ఏపీలోని పలు స్టేషన్ల మీదుగా కామాఖ్య ఆలయానికి చేరుకోనుంది. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం.. గత 10 ఏళ్లుగా దేశంలో అత్యాధునిక రైళ్లను అందుబాటులోకి తీసుకువస్తోంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం ప్రయాణించే రైలు ప్రయాణికుల కోసం రైల్వే శాఖ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అమృత్ భారత్ రైళ్లకు ప్రయాణికుల నుంచి భారీ స్పందన రావడంతో.. ఇతర కీలక మార్గాల్లో కూడా వీటిని ప్రవేశపెడుతోంది. ఈ క్రమంలోనే తాజాగా అస్సాం రాష్ట్రంలో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలను ప్రారంభించారు. అస్సాంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కామాఖ్య ఆలయం నుంచి.. హైదరాబాద్ చర్లపల్లి మధ్య నడిచే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అందుబాటులోకి వచ్చింది. కామాఖ్య, చర్లపల్లి మధ్య స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లతో ఈ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు నడవనుంది. తెలుగు రాష్ట్రాల నుంచి ఈశాన్య రాష్ట్రాలను కలుపుతూ ప్రయాణించే ఈ రైలు.. తక్కువ ఛార్జీలతో సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ప్రయాణికులకు అందిస్తుంది. చర్లపల్లి నుంచి ప్రారంభం కానున్న ఈ రైలు.. తెలంగాణలో కేవలం నల్గొండ స్టేషన్‌లో మాత్రమే ఆగుతుంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎక్కువ స్టాప్‌లు ఉన్నాయి. గుంటూరు, విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, తణుకు, రాజమహేంద్రవరం, సామర్లకోట జంక్షన్, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం జంక్షన్, శ్రీకాకుళం రోడ్ స్టేషన్లలో ఆగుతుంది. ఇప్పటివరకు హైదరాబాద్ మీదుగా మూడు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్రయాణిస్తుండగా.. తాజాగా అందుబాటులోకి వచ్చిన రైలుతో కలిసి నాలుగు రైళ్లు అయ్యాయి. హైదరాబాద్ నగరంలో కీలక రైల్వే స్టేషన్లు అయిన సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ స్టేషన్లకు వచ్చే రైళ్ల రద్దీని తట్టుకునేందుకు నగర శివారులో చర్లపల్లి రైల్వే స్టేషన్ ను అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన సంగతి తెలిసిందే. ఈ చర్లపల్లి రైల్వే స్టేషన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత.. నగరంలో రైళ్ల రద్దీ కాస్త తగ్గింది. సామాన్యులకు మరింత అందుబాటు ధరల్లో రైలు ప్రయాణం కల్పించేందుకు రైల్వే శాఖ ఈ అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ అమృత్ భారత్ రైళ్లలో కేవలం స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు మాత్రమే ఉంటాయి. అంటే ఏసీ కోచ్‌లు లేకుండానే పరుగులు తీయనుంది. దీని వల్ల టికెట్ ఛార్జీలు తక్కువగా ఉండనున్నాయి. అదే సమయంలో అత్యాధునిక సౌకర్యాలతో ఈ రైలును రూపొందించారు. ఈ రైలు తెలంగాణ, ఏపీ తర్వాత ఒడిశా మీదుగా పశ్చిమ బెంగాల్, అస్సాం వరకు ప్రయాణించనుంది. ఈ అమృత్ భారత్ రైలు అందుబాటులోకి రావడంతో తెలుగు రాష్ట్రాలను ఈశాన్య రాష్ట్రాలతో అనుసంధానం చేయనుంది.

# చంద్రబాబుకే గౌరవం లేకుంటే.. మేమెందుకు ఇక్కడ? పిఠాపురం వర్మకు కోపం..



అమరావతి :పిఠాపురం రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. టీడీపీ ఇంఛార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కోపంతో పిఠాపురం పాలిటిక్స్‌లో హీట్ పెరిగింది. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో చంద్రబాబు ఫోటో చిన్నదిగా వేశారంటూ ఎస్వీఎస్ఎన్ వర్మ అధికారులపై కోప్పడ్డారు. సమావేశంలో మాట్లాడకుండా కూర్చుకున్నారు. అనంతరం టీడీపీ నేతలతో అక్కడి నుంచి వాకౌట్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. చంద్రబాబుకే గౌరవం లేకపోతే తామెందుకు అంటూ కార్యక్రమం నుంచి వెళ్లిపోయారు వర్మ. కాకినాడ జిల్లా పిఠాపురం రాజకీయాలు మరోసారి చర్చనీయాంశమయ్యాయి. పిఠాపురం నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ అలకబూనారు. పిఠాపురం మున్సిపల్ అధికారులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం రోజున ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్వచ్ఛ ఆంధ్ర– స్వర్ణ ఆంధ్రలో భాగంగా పిఠాపురంలో పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి జనసేన నేతలతో పాటుగా టీడీపీ ఇంఛార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ సైతం హాజరయ్యారు. అయితే వేదికపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో సీఎం చంద్రబాబు నాయుడు ఫోటో చిన్నదిగా ఉండటంపై ఎస్వీఎస్ఎన్ వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులపై మండిపడ్డారు. చంద్రబాబు ఫోటో స్టాంప్ సైజులో ఉండటంతో కార్యక్రమానికి హాజరైన టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. చంద్రబాబు ఫోటో చిన్నదిగా ఉంటే ఎలా మాట్లాడతారంటూ ఎస్వీఎస్ఎన్ వర్మకు సూచించారు. దీంతో వేదికపై నుంచి కిందకు దిగిన వర్మ.. వేదిక ముందు కూర్చున్నారు. ఫ్లెక్సీలో సీఎం చంద్రబాబు ఫోటో చిన్నదిగా ఉండటంపై స్థానిక మున్సిపల్ అధికారులపై వర్మ కోపగించుకున్నారు. అధికారులు నచ్చజెప్పేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అనుచరులతో కలిసి సమావేశం నుంచి వాకౌట్ చేశారు. ఇదే సమయంలో స్థానిక టీడీపీ కౌన్సిలర్లపైనా ఎస్వీఎస్ఎన్ వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోటో చిన్నదిగా వేస్తే మీరేం చేస్తున్నారంటూ మండిపడ్డారు. చంద్రబాబుకే గౌరవం లేనప్పుడు తామెందుకు ఇక్కడ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇంత జరుగుతున్నా వేదికపై ఉన్న జనసేన నేతలు స్పందించకపోవటం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. దీనికితోడు అధికారులతో మాట్లాడే సమయంలో ఇదంతా ఎవరు చేస్తున్నారో తనకు తెలుసంటూ ఎస్వీఎస్ఎన్ వర్మ పేర్కొనడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పొత్తు కారణంగా పిఠాపురం సీటు పవన్ కళ్యాణ్‌కు కేటాయించారు. దీంతో ఎస్వీఎస్ఎన్ వర్మ తన సీటును త్యాగం చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే ఏపీలో అధికారంలోకి వస్తే ఎమ్మెల్సీ అవకాశం ఇస్తామని చంద్రబాబు పిఠాపురం వర్మకు హామీ ఇచ్చారు. అయితే ఇప్పటి వరకూ ఆ దిశగా అడుగులు పడలేదు. మరోవైపు పిఠాపురంలో పవన్ కళ్యాణ్ విజయానికి కృషి చేశారు ఎస్వీఎస్ఎన్ వర్మ. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన పిఠాపురంలో జనసేన, టీడీపీ నేతల మధ్య విభేదాలు ప్రారంభమయ్యాయి. అనేకసార్లు ఈ విషయం బహిరంగంగానే వ్యక్తమైంది. దీంతో పవన్ కళ్యాణ్ లేకుండా సొంతంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఎస్వీఎస్ఎన్ వర్మ.

# అక్రమంగా గ్యాస్ సిలిండర్ల నిల్వలు.. ఏకంగా వందల సంఖ్యలో..

తిరుపతి: దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత భయాలు నెలకొన్న ప్రస్తుత పరిస్థితులలో.. తిరుపతిలో భారీగా గ్యాస్ సిలిండర్లను నిల్వచేయడం కలకలం రేపింది. అక్రమంగా నిల్వ చేసిన 832 సిలిండర్లను పౌరసరఫరాల శాఖ అధికారులు సీజ్ చేశారు. తిరుపతి శివారు ప్రాంతమైన అవిలాల పంచాయతీ పరిధిలో గోగ్యాస్ పేరుతో వాణిజ్య సిలిండర్లు, గృహ అవసరాలకు ఉపయోగించే సిలిండర్లు పెద్ద సంఖ్యలో నిల్వ చేశారు. అయితే ఈ గోడౌన్‌కు అనుమతి లేకపోవటంతో పౌరసరఫరాల శాఖ అధికారులు వీటిని సీజ్ చేశారు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో దేశంలో గ్యాస్ కొరత కలవరపెడుతోంది. ఇదే సమయంలో దొరికిందే సందని గ్యాస్ కొరతను క్యాష్ చేసుకునే పనిలో ఉన్నారు కొంతమంది అక్రమార్కులు. గ్యాస్ సిలిండర్లను అక్రమంగా బ్లాక్ మార్కెట్‌కు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే తిరుపతి నగర శివార్లలో భారీ ఎత్తున గ్యాస్ సిలిండర్లు నిల్వ ఉంచటం కలకలం రేపింది. తిరుపతి నగర శివారు ప్రాంతంలో భారీ సంఖ్యలో గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలు బయటపడ్డాయి. అవిలాల పంచాయతీ పరిధిలో 832 గ్యాస్ సిలిండర్లను అధికారులు సీజ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పౌరసరఫరాల శాఖ అధికారులు తిరుపతిలో తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలోనే సదరన్ స్పైస్ హోటల్ సమీపంలో.. జాతీయ రహదారి పక్కన ఓ గోడౌన్‌లో 832 గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేసినట్లు అధికారులు గుర్తించారు. 592 వాణిజ్య సిలిండర్లు, 230 డొమెస్టిక్ సిలిండర్లను అధికారులు గుర్తించి సీజ్ చేశారు. శ్రీ బాలాజీ భారత్ గ్యాస్ గోడౌన్ అనే పేరుతో దీనిని నడుపుతున్నారని.. అయితే ఎలాంటి అధికారిక అనుమతులు లేవని అధికారులు వెల్లడించారు. గోగ్యాస్ పేరుతో సిలిండర్లను అక్రమంగా నిల్వ ఉంచారని.. వీటిని సీజ్ చేసి 6ఏ కింద కేసు నమోదు చేసినట్లు పౌరసరఫరాల శాఖ అధికారులు తెలిపారు. ఎఫ్ఐఆర్, క్రిమినల్ చర్యల కోసం కలెక్టర్ కార్యాలయానికి నివేదిక పంపుతామని తెలిపారు. మరోవైపు ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత ఏర్పడుతుందన్న భయాల మధ్య వినియోగదారులు భారీ సంఖ్యలో గ్యాస్ బుకింగ్ చేస్తున్నారు. దీంతో గురువారం ఒక్కరోజే రికార్డు స్థాయిలో 75.7 లక్షల ఎల్‌పీజీ గ్యాస్ బుకింగ్‌లు నమోదైనట్లు అధికారులు తెలిపారు. మరోవైపు



దేశంలో గ్యాస్ కొరత లేదని కేంద్రం చెప్తోంది. దేశవ్యాప్తంగా ఎక్కడ కూడా గ్యాస్ ఏజెన్సీలు ఖాళీ అవ్వలేదని, గృహ అవసరాలకు సరిపడినంత గ్యాస్ సిలిండర్ల సరఫరా కొనసాగుతోందని తెలిపింది. ఇదే సమయంలో దేశీయంగా గ్యాస్ ఉత్పత్తిని పెంచామని.. ప్రజలకు అనవసర ఆందోళనకు గురై బుకింగ్స్ చేయవద్దని కోరింది. మరోవైపు ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ఎల్‌పీజీకి బదులుగా పీఎన్‌జీ వాడకాన్ని ప్రోత్సహిస్తోంది. మన దేశంలో ప్రస్తుతం 1.5 కోట్ల ఇళ్లకు పీఎన్‌జీ గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. మరో 60 లక్షల ఇళ్లకు కనెక్షన్లు అందించే ఆలోచన చేస్తున్నారు. మరోవైపు గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ మీద కఠిన చర్యలు తీసుకోవాలంటూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.

# Jana Sena Foundation Day Celebrated with Service Activities in Bapatla

## Fruits and bread distributed to patients – Buttermilk served at summer relief stalls

ROYAL JOURNALISM (Bapatla) March 14: The 13th




Foundation Day of the Jana Sena Party was celebrated with enthusiasm in Bapatla under the leadership of constituency coordinator Naman Venkata Shivannarayana. The celebrations began with the hoisting of the party flag at the party office, followed by a cake-cutting ceremony attended by party leaders, activists and supporters.Speaking on the occasion, Shivannarayana said the party, which started with around 150 members, has now grown into a strong movement with more than 1.5 million active members. He praised party president Pawan Kalyan for introducing insurance coverage for party members and urged activists and women members to further strengthen the ongoing membership drive.As part of the Foundation Day celebrations, several service activities were organised in the town. Fruits and bread were distributed to patients and pregnant women undergoing treatment at the Bapatla Area Hospital. Later, under the leadership of party activist Kamisetti Saibabu, buttermilk was distributed to the public at summer relief stalls set up near the Clock Tower and Old Bus Stand to help people cope with the rising heat.Several leaders and activists participated in the programme, including Pitlavanipalem Mandal President Hussain Beg (Dada), former Guntur district legal cell member and Bapatla Area Hospital Development Committee member Jidugu Vijaya Madhuri, party leader Gopalam Lakshmi Kala, Yajali Kasi Visweswara Swamy Temple Chairman Ikurti Chakrapani, PACS Khajipalem Chairman Mendu Shivaparvathi Kishore, Nangam Subbaraju and Poleramma Temple Secretary Ragam Sivarama Prasad.Women leaders and activists such as Naman Aswini, Usa Madhavi and Akisetti Nagamalleswari, along with Kamisetti Saibabu, Shaik Munna, Imadabattuni Sudhakar Naidu, Challapalli Yesobu and Sigirisetti Sanjay Naidu also took part. A large number of Jana Sena leaders, party workers and women members attended the events and made the celebrations a success.



# Which Indian City Added More Billionaires Than NY?



It is already known that the New York City in the United States is known for producing some of the richest billionaires in the world. But there is this one particular Indian city, which has come ahead of New York and London when it comes to producing new billionaires.Mumbai has added more new billionaires this year than both New York and London, according to the latest Hurun Global Rich List 2026 released by the Hurun Research Institute.The report shows that Mumbai created 15 new billionaires in 2026, the highest among major global financial centres. In comparison, New York City added 14 new billionaires, while London saw 9 new additions during the same period.The trend reflects the rapid growth of wealth creation in India, particularly in sectors such as technology, manufacturing, pharmaceuticals, and consumer businesses. Experts say the surge is driven by a strong startup ecosystem, expanding capital markets, and increasing global investment in Indian companies.Despite this rise, New York continues to hold the top position globally in terms of the total number of billionaires, while cities like Shanghai and London remain among the world's major wealth hubs.However, the strong momentum in Mumbai indicates how quickly India's financial capital is emerging as a major centre for global wealth creation. Analysts say the city's growing number of entrepreneurs and large business groups is playing a key role in driving this trend.The report also highlights India's rising economic influence, with the country now ranking among the top nations globally in terms of billionaire population.

# Meet The Indian Man Leading Trump's Super AI!



The richest man on planet earth, Elon Musk has this affiliation towards high value marketing and he is not doing something pretty significant by building super AI. Interestingly enough, he is currently partnering with an Indian individual for the same.Indian AI researcher Devendra Singh Chaplot has joined xAI and SpaceX, where he will work with Elon Musk on developing advanced artificial intelligence systems aimed at building super intelligence. Devendra is a Computer Science graduate from Indian Institute of Technology Bombay and holds a PhD in Machine Learning from Carnegie Mellon University. He is widely known for his research in artificial intelligence, robotics and machine learning.Before joining Musk's companies, Chaplot worked as a research scientist at Mistral AI and earlier at Facebook AI Research, where he focused on machine learning, computer vision and robotics.He announced the move on social media, saying he would work closely with Musk to build next generation AI systems that combine physical robotics and digital intelligence. Musk responded by welcoming him to the xAI team.Chaplot has also received global recognition for his work in AI research, winning several international robotics and AI challenges and earning awards at major conferences.His appointment is seen as part of Musk's broader push to strengthen talent at xAI as the company accelerates its efforts to develop powerful artificial intelligence technologies.

# Alliance With NDA: What Thalapathy Vijay Said?



Last night, there were a series of speculations about the possibility of Tamil superstar Thalapathy Vijay joining the NDA alliance ahead of the Tamil Nadu election.But cut to now, Vijay has made it clear that his party will not form an alliance with the National Democratic Alliance.Sources from his political party, Tamilaga Vettri Kazhagam, said the party plans to contest upcoming elections independently and will not enter into any pre poll alliance with the NDA. The leadership believes that the party should build its own political path rather than aligning with national coalitions.Vijay, who recently launched his political career, has been positioning his party as an alternative political force in Tamil Nadu. Party leaders say their focus will be on issues such as youth welfare, employment, education, and farmers' concerns.The announcement has sparked discussion in Tamil Nadu's political circles. The state's politics has long been dominated by the two major Dravidian parties, Dravida Munnetra Kazhagam and All India Anna Dravida Munnetra Kazhagam.With Vijay's party preparing to enter electoral politics, observers believe it could influence the political landscape in the state. However, the party leadership has reiterated that it intends to strengthen its base first before exploring any alliances in the future.

# Shocking: Telugu Film Style Murder In Telangana?

There is this growing debate on whether the Telugu films have been impacting the largest section of the population towards violence or social behaviour in general.A shocking incident has surfaced from Telangana where a man allegedly injected HIV infected blood into a woman after she refused to marry him.According to police, the accused, identified as Manohar, had earlier been engaged to the woman from Pocharam village in Kamareddy district. However, the marriage was called off after the woman discovered that the man and some of his family members were HIV positive.Angered by the rejection, the man reportedly went to meet the woman and forced her to accept the marriage proposal again. When she refused, he allegedly injected his HIV infected blood into her using a syringe.Soon after the incident, the woman developed a high fever and was rushed to a hospital by her family members.



They later filed a complaint with the police regarding the attack.Following the complaint, the police traced the accused and detained him on March 14. Authorities have registered a case and launched a detailed investigation into the matter.The incident has triggered concern among locals, with many calling for strict action against the accused. Police officials said further medical tests and legal procedures are underway as part of the investigation.

# The world's most sophisticated human-trafficking scam

Harjinder Singh, 28, entered the United States from the southern border claiming that he faced persecution in India because he was a follower of the movement for an independent Khalistan. A few weeks ago, he was driving a large truck, what the Americans call a 'Big Rig', and took an illegal U-turn. A vehicle that was following, ironically with three Haitian immigrants in it, crashed into the truck, killing all three individuals. Since the accident, Harjinder seems to have garnered a huge deal of support including from Gurpatwant Pannun, who visited him in jail and offered $100,000 to the victims as 'blood money', and even Akali Dal MP, Harsimrat Kaur Badal, who urged the Ministry of External Affairs for a less strict punishment.Many supporters of Harjinder have also pleaded for no strict implementation of language norms for commercial drivers in the United States. However, at his arraignment it was clear that Harjinder did not speak or understand English. Ergo, it is bizarre that he should have held a job down in a country where all road signs are in English.Support for Harjinder mounted: some complained of racism, others said he should get a fair trial. He faces a potential 45 years in prison and the argument used is the same as in India, that he made a 'small mistake' but should not suffer for it. But the backlash from the nativist 'Make America Great Again' (MAGA) nationalists has taken the supporters aback. Their simple argument is that actions have consequences, and it is almost certain that Harjinder will face a long prison term in the United States, followed by deportation.But what this case has also revealed is that the long-haul trucking industry as well as other commercial driving jobs in North America have been taken over by immigrants from Punjab and Haryana, many of whom have gone to Canada and the United States illegally. There are tens of thousands of asylum applications in both countries by young men and women claiming persecution for supporting the Khalistani movement in India.This has puzzled many in India since that movement, a creation of Pakistan's Inter-Services Intelligence (ISI), largely died out years ago although some small embers might remain. News stories have emerged in recent weeks that after failing in their initial applications for asylum, some have claimed that because they voted on a referendum for Khalistan in Canada they could be potentially persecuted in India and have attached 'voter cards' as proof.While there is no doubt that there are some extremists, it is painfully clear that the 'movement' is nothing but a giant human trafficking scam. Harjinder is just one of thousands of young men pushed into long-haul trucking, being paid below minimum wage. Other young men have been moved into organised crime, transporting drugs for cartels led by second and third generation immigrants, and others into extortion, the attack outside comedian Kapil Sharma's restaurant being a case in point. The stories of young women from North India who moved to Canada and have been pushed into prostitution are all over the local media. These young men and women pay lakhs of rupees to agents who organise the 'Dunki' route through Latin America or admission in hole-in-the-wall 'colleges'. And the great life that they are promised never materialises as, with poor language and work skills, they can only take low-end jobs, usually for those running the entire Khalistani racket.For those running the racket, the pretence of an active movement is vital to ensure a steady stream of low cost labour and young women coming into their grip. This is why occasional well-funded protests in India, coupled with support from global media organisations always keen to show India in a poor light, take place. This allows for thousands more to claim 'persecution', as many did after the farmers' protests. Capturing some levers of the Canadian state, allegedly including the Prime Minister, only greased the wheels of the racket.Which is why there is such fear of the Harjinder case — a case that could potentially blow the wheels off the racket, particularly after Kash Patel, the Director of the US Federal Bureau of Investigation (FBI), has been acting against some elements. The Khalistani movement is nothing but cover for organised crime both in North America and in India, because the immigration agents taking lakhs of rupees are a tentacle



of the crime web.However, it must be pointed out that successive Governments in Punjab have failed spectacularly in raising the economic prospects of the youth in the state. A broken education system, the lack of a services industry or revival of manufacturing means that jobs are hard to find. Rampant drug abuse and joblessness in what was once North India's industrial heartland has driven thousands to resort to desperate measures. The flooding in the past month of thousands of hectares of farmland will likely make the situation worse, forcing thousands more to put their lives on the line and move to North America, even though the reality of life there is worse than in India.While Harjinder Singh must bear the brunt of his actions and be punished according to the law in the United States, our Governments, both in New Delhi and in Chandigarh, must not sit idle. A revival of Punjab's economy, growing it beyond remittances, and educating the youth about the exploitation and money-grubbing nature of organised crime is a must.

# Tariffs: A test for Indo-US trade ties


While New Delhi has so far avoided retaliation, the tariffs put Indian exporters at a sharp cost disadvantage against competitors like Bangladesh and Vietnam, raising concerns about job losses and weakened competitiveness On Wednesday morning last week, India woke up to the news that the US had imposed 50 per cent tariffs on its goods sold to the US. The Trump administration followed through on its threat to double levies from 25 per cent due to India's purchase of Russian oil.Since his return to the White House this year, President Donald Trump has implemented tariffs. Trump's decision on Indo-US relations is likely to impact the relationship between the two countries. It affects 48.2 billion in exports. This includes clothing and chemicals.However, the risk of a trade war remains low, as India has not retaliated and is implementing reforms to mitigate the impact of the tariffs. New Delhi is responding to tariffs by proposing a cut in GST and seeking new export opportunities.High tariffs could harm India's economy, lessen its competitiveness against China, and hinder Prime Minister Modi's goal of making India a manufacturing hub.The United States was India's largest trading partner, with trade at $21.2 billion. Let us take a closer look at how the US's hike in tariffs could affect the Indian economy. In 2024, New Delhi was projected to export around $87 billion, its largest market to date. These tariffs place Indian exporters at a 30–35 per cent disadvantage compared to countries like Bangladesh, which face lower US duties.Furthermore, India also engages in trade with other nations, including China, the EU, and the UAE. The estimated impact of US exports primarily affects labour-intensive sectors. Lower crude prices give both federal and state Governments the fiscal space to support these industries with targeted incentives. Experts believe this tariff could lead to a stagnant market and limitations. India's GDP growth, projected to be around 7 per cent in 2024, is expected to be reduced to approximately 6.4 per cent.India's $179 billion textiles industry, which generates $37.7 billion in exports to the US, is particularly vulnerable, with nearly $10.3 billion of its revenue coming from this market. The Apparel Export Promotion Council (AEPC) has noted that Indian exporters now face a 30 per cent cost disadvantage compared to competitors in Bangladesh, Vietnam, and Cambodia.Trump's tariffs could have a significant impact on specific sectors and jobs that are linked to US demand. This could lead to job losses and a slowdown in the sector's growth. Rating agency Moody's has indicated that Trump's tariffs on Indian imports could hinder India's economic growth.The agency stated that after 2025, the significantly wider tariff gap compared to other Asia-Pacific countries could severely limit India's ambitions to develop its manufacturing sector and might even reverse some of the progress made in recent years in attracting related investments.Exporter associations estimate that tariffs could impact nearly 55 per cent of India's $87 billion merchandise exports to the



US. This could advantage competitors like Vietnam, Bangladesh, and China, which face lower tariff rates. India is the world's third-largest oil consumer and the biggest buyer of Russian crude oil.This is crucial for India's energy sector. It could disrupt this crucial energy partnership and force India to seek alternative sources of oil, which may be more expensive and less reliable. As an alternative, the Modi Government is urging people to buy domestically produced goods, urging them to "prioritise products made in India." Major industries, such as the auto components sector, which exports approximately $7 billion annually to the US, could be affected by tariffs, risking India's investment. Speaking at a construction industry event in New Delhi recently, Commerce Minister Piyush Goyal said India was "always ready if anyone wants to have a free trade agreement with us." But, he added, India "will neither bow down nor ever appear weak."The Indian Government is implementing measures to reduce the impact. At the same time, the long-term effects on the economy and stock market remain uncertain.

Political and business leaders in India are calling for quick market diversification to reduce reliance on the United States. Analysts have warned that the 50 per cent duty the US has imposed on Indian goods is akin to a trade embargo. Modi has promised to protect farmers, fishermen, and workers, emphasising national interest and energy security in the country. On Thursday, the Government reassured exporters of its unwavering support, promising to extend comprehensive measures to protect livelihoods amid global headwinds.This is to reassure the public and the business community. The Government is working on extending support measures for exporters, such as the rollout of an export promotion mission and a moratorium on loans to cushion them from the impact of the US's 50 per cent tariffs on Indian goods, an official said. New Delhi is finding broad support from the Western intelligentsia in its struggle to resist the US pressure.This international support helps India navigate the challenges posed by US tariffs and maintain its position in the global trade arena. For the time being, neither Washington nor New Delhi is itching for a trade war. There is a great potential for diplomatic negotiations, with Modi using the back-channel route to persuade for lower tariffs, and Trump being willing to compromise if he wants to do business with India. This possibility of negotiation brings a sense of hope and optimism for the future of Indo-US trade relations.







# ఈ సీజన్‌తో ధోనీ కెరీర్ ఖతమ్:ఇర్ఫాన్ పఠాన్



ఐపీఎల్ 2026 సీజన్ చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి చివరిది కావచ్చని టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డాడు. ధోనీ లేకుండా సీఎస్‌కే అసంపూర్ణమని, అతను లేకుండా ఐపీఎల్‌ను ఊహించుకోవడం చాలా కష్టమని అన్నాడు. ఈ సీజన్ టైటిల్ గెలిచి ధోనీకి ఘనంగా వీడ్కోలు పలకాలని సీఎస్‌కే భావిస్తుందని చెప్పాడు.44 ఏళ్ల వయసులో ఉన్న ధోనీ.. కేవలం ఐపీఎల్ మాత్రమే ఆడుతున్నాడు. 6 ఏళ్ల క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అప్పటి నుంచి ప్రతీ సీజన్ ముందు ధోనీ రిటైర్మెంట్ గురించి వార్తలు వస్తూనే ఉన్నాయి. ధోనీ కూడా తన రిటైర్మెంట్ వార్తలపై క్లారిటీ ఇవ్వకుండా ఐపీఎల్‌లో కొనసాగుతున్నాడు.ఐపీఎల్ 2026 సీజన్ నేపథ్యంలో అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడిన ఇర్ఫాన్ పఠాన్.. ధోనీ రిటైర్మెంట్‌పై కీలక వ్యాఖ్యలు చేశాడు. 'ధోనీ లేకుండా సీఎస్‌కే అసంపూర్ణం. పసుపు రంగు జెర్సీలో అతన్ని చూడటం బహుశా ఇదే చివరిసారి కావచ్చు. ధోనీ లేకుండా జూఖ, ఐపీఎల్‌ను ఊహించుకోవడం చాలా కష్టం.ఈ సీజన్‌లో అందరినీ ఏకం చేయడంలో ధోనీ కీలక పాత్ర పోషిస్తాడు. ధోనీ ఎన్ని మ్యాచ్‌లు ఆడతాడో నాకు తెలియదు. కానీ డ్రెస్సింగ్ రూమ్‌లో అతని ఉనికి జట్టుకు ఎంతో సహాయపడుతుంది. రుతురాజ్ గైక్వాడ్ టీమ్ కెప్టెన్. అయితే భవిష్యత్తు కోసం ఇద్దరు, ముగ్గురు ఆటగాళ్లను సిద్ధం చేస్తున్నారు. ఈ విషయంలో ఎంఎస్ ధోనీ పాత్ర కీలకం అవుతుంది. అతను ఖచ్చితంగా మార్పు చూపిస్తారని నేను ఆశిస్తున్నా.ధోనీ ఫిట్‌నెస్, బ్యాటింగ్ స్థానం, ఎన్ని మ్యాచ్‌లు ఆడతాడు? అనే ప్రశ్నలు ఇంకా వస్తూనే ఉంటాయి. సీఎస్‌కే మేనేజ్‌మెంట్ ఆచితూచి నిర్ణయం తీసుకోనుంది. ఆరో ఐపీఎల్ ట్రోఫీని గెలిచి ధోనీకి ఘన వీడ్కోలు పలకాలని సీఎస్‌కే మేనేజ్‌మెంట్ భావిస్తోంది.'అని ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డాడు.మరోవైపు ధోనీ ఈ సీజన్‌లో అన్ని మ్యాచ్‌లు ఆడుతాడని సీఎస్‌కే ఈఈఓ కాశీ విశ్వనాథన్ అన్నాడు. వికెట్ కీపర్‌గా ఆడుతాడా? ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగుతాడా? అనేది కోచింగ్ స్టాఫ్ నిర్ణయిస్తుందని చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్ కోసం ధోనీ ఇప్పటికే ప్రాక్టీస్ ప్రారంభించాడు.

# క్రీడా స్ఫూర్తి చచ్చిపోయింది.. పాక్ ఎప్పుడూ ఇలా తొండాట ఆడదు: సల్మాన్ అఘా



ప్రస్తుత క్రికెట్‌లో క్రీడా స్ఫూర్తి చచ్చిపోయిందని పాకిస్థాన్ వైస్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా అన్నాడు. నిబంధనల ప్రకారం తాను ఔటైనా.. క్రీడా స్ఫూర్తి కనుమరుగైందని ఆవేదన వ్యక్తం చేశాడు. బంగ్లాదేశ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా శుక్రవారం జరిగిన రెండో వన్డేలో పాకిస్థాన్ 128 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో సల్మాన్ అలీ అఘా రనౌట్ అయిన తీరు తీవ్ర చర్చనీయాంశమైంది.ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ ముందుగా బ్యాటింగ్ చేయగా.. మహమ్మద్ రిజ్వాన్(44)తో కలిసి సల్మాన్ అలీ ఆఘా (64) నాలుగో వికెట్‌కు 109 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. అయితే హసన్ మిరాజ్ వేసిన 39వ ఓవర్‌లో మహమ్మద్ రిజ్వాన్ బౌలర్‌వైపు ఆడాడు. అది కాస్త నాన్‌స్ట్రైకర్‌లో ఉన్న సల్మాన్ అలీ అఘా బ్యాట్‌కు తాకింది. దాంతో ఆ బంతిని సల్మాన్ అలీ అఘా బౌలర్‌కు అందించే ప్రయత్నం చేశాడు.అయితే సల్మాన్ అలీ అఘా క్రీజు దాటి ఉన్న విషయాన్ని గ్రహించిన హసన్ మిరాజ్.. బంతిని అందుకొని వికెట్లకు కొట్టి రనౌట్ కోసం అప్పీల్ చేశాడు. దాంతో సల్మాన్ అఘా అవాక్కయ్యాడు. బంతిని అందించి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలనుకున్న అతనికి ఈ అనూహ్య ఘటన తీవ్ర ఆగ్రహం తెప్పించింది. ఫీల్డ్ అంపైర్.. థర్డ్ అంపైర్ సమీక్ష కోరగా బ్యాటర్ క్రీజు బయటే ఉన్నాడని ఔటిచ్చాడు.దాంతో తీవ్ర అసహనానికి గురైన సల్మాన్ అఘా.. బంగ్లా ఆటగాళ్లతో వాగ్వాదానికి దిగాడు. పెవిలియన్ చేరుతూ బ్యాట్, గ్లౌజులను నేలకు కొట్టాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. సోషల్ మీడియా వేదికగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.మ్యాచ్ అనంతరం ఈ ఘటనపై స్పందించిన సల్మాన్ అఘా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నేను క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలనుకున్నాను. హసన్ మిరాజ్ నిబంధనల ప్రకారమే చేశాడు. అది సరైనదని అతను భావిస్తే.. సరైనదే కావచ్చు. కానీ నా దృష్టిలో మాత్రం అది తప్పు. నేనైతే క్రీడా స్ఫూర్తికే ప్రాధాన్యత ఇచ్చేవాడిని. మేం గతంలో ఇలాంటి పనులు ఎప్పుడూ చేయలేదు. భవిష్యత్తులో కూడా చేయం.వాస్తవానికి బంతి నా ప్యాడ్‌తో పాటు బ్యాట్‌కు తగిలింది. దాంతో అతను రౌట్ చేయడని నేను భావించా. అందుకే బంతిని అతనికి అందించే ప్రయత్నం చేశాను. నేను పరుగు కోసం ప్రయత్నించలేదు. కానీ అతను అప్పటికే రనౌట్ చేయాలనే ఉద్దేశంతో ఉన్నాడు. ఆ సమయంలో లిటన్ దాస్‌తో జరిగిన వాగ్వాదం క్షణికావేశంలో జరిగినది. అలా ప్రవర్తించినందుకు పశ్చాత్తాపపడుతున్నాను.ఆ సమయంలో నేను ఏమన్నానో.. అతను ఏమన్నాడో నాకు గుర్తు లేదు. మా నోటి నుంచి అయితే మంచి మాటలు రాలేదు. కానీ అది కేవలం ఆ క్షణపు ఆవేశం మాత్రమే. ఇప్పుడు అంతా బానే ఉంది. హసన్ మిరాజ్‌తో ఇంకా మాట్లాడలేదు. కానీ త్వరలోనే కలిసి మాట్లాడుతాను.'అని సల్మాన్ అఘా చెప్పుకొచ్చాడు.

# విజయ్ తనయుడు గేర్ మార్చేస్తున్నాడా?




స్టార్ హీరోల వారసులు అంతా హీరోలుగా అరంగేట్రం చేస్తూ స్టార్‌లుగా మారుతున్నవేల అందరికి భిన్నంగా అడుగులు వేస్తున్నాడు కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ తనయుడు జాసన్ సంజయ్. అందరూ ఊహించినట్టు హీరోగా కాకుండా డైరెక్టర్‌గా అరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో అంతా షాక్ అయ్యారు. కోలీవుడ్‌లో విజయ్ స్టార్ హీరో. తన తనయుడేంటీ హీరోగా అరంగేట్రం చేయకుండా ఇలా డైరెక్టర్ అవతారం ఎత్తుతున్నాడేంటీ?..తనకు హీరోగా నటించాలని లేదా? తన తండ్రి విజయ్ లెగసీని, స్టార్ డమ్‌ని కంటిన్యూ చేయలని లేదా? అనే కామెంట్‌లు వినిపించాయి.అయితే జాసన్ సంజయ్ మాత్రం వాటిని పెద్దగా పట్టించుకోకుండా తను అనుకున్నట్టుఆనే డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నాడు. తను ఫస్ట్ టైమ్ డైరెక్ట్ చేస్తున్న మూవీ -సిగ్మా-. సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తున్నాడు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్. ఇదొక యాక్షన్ అడ్వెంచర్ మూవీ. కేథరిన్ ప్రత్యేక పాత్రలో కనిపించనుంది. ఇతర కీలక పాత్రల్లో రాజు సుందరం, సంపత్ రాజ్, అన్బు థాసన్, శివమ్ పండిత్, యోగ్ జాపీ తదితరులు నటిస్తున్నారు. జెన్‌జీ స్టైల్ యాక్షన్ డ్రామాగా దీన్ని సరికొత్త పంథాలో జాసన్ సంజయ్ తెరకెక్కిస్తున్నాడు.ఇటీవలే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్ అందరిని ఆకట్టుకోవడంతో సినిమాపై సహజంగానే అంచనాలు ఏర్పడ్డాయి. త్వరలోనే మూవీని భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని జాసన్ విజయ్ ప్లాన్ చేస్తున్నాడు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అత్యంత భారీ స్థాయిలో ఈ మూవీని నిర్మిస్తున్నారు. అయితే ఇందులో ఓ స్పెషల్ సాంగ్ ఉందట. కేథరిన్, సందీప్ కిషన్‌లపై ఈ పాటని ప్రత్యేకంగా షూట్ చేయబోతున్నారు.అయితే ఈ స్పెషల్ నంబర్‌లో వీరితో పాటు జాసన్ విజయ్ కూడా స్పెషల్ ఎంట్రీ ఇవ్వబోతున్నాడని తెలిసింది. దీంతో విజయ్ అభిమానులు జాసన్ విజయ్ స్పెషల్ ఎంట్రీపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్న జాసన్ విజయ్ స్పెషల్ సాంగ్‌లో ప్రత్యేకంగా ఎంట్రీ ఇస్తుండటంతో అందరిలోనూ ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ముందు డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చేసి ఆ తరువాత హీరోగా రంగంలోకి దిగాలని జాసన్ విజయ్ గేర్ మార్చి ప్లాన్ మార్చేస్తున్నాడా? ..తనకూడా హీరోగా అరంగేట్రం చేయాలని ఉందా? అని కోలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.అంతా భావిస్తున్నట్టే జాసన్ విజయ్ -సిగ్మా- తరువాత హీరోగా ఎంట్రీ ఇచ్చేసి తన తండ్రి దళపతి విజయ్ లెగసీని కంటిన్యూ చేస్తాడా? లేక ఇటీవల తండ్రి విజయ్ షాక్ ఇచ్చినట్టే అభిమానులకు షాక్ ఇచ్చి డైరెక్టర్‌గానే కంటిన్యూ అవుతాడా? అన్నది వేచి చూడాల్సిందే. -ఊరు పేరు భైరవ కోన తరువాత మరో సక్సెస్‌ని ఖాతాలో వేసుకోని సందీప్ కిషన్ ఈ మూవీతో మళ్లీ ట్రాక్‌లోకి రావాలని భావిస్తున్నాడు.

# బాలీవుడ్ లో బిజీగా ఉన్న సాయి పల్లవి.. మరో క్రేజీ ప్రాజెక్టులో ఛాన్స్!



సౌత్ ఇండియా నేచురల్ బ్యూటీ సాయి పల్లవి సిని పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ ఇప్పుడు బాలీవుడ్‌ను ఏలేందుకు సిద్ధమవుతోంది. అసలు తన తొలి హిందీ సినిమా విడుదల కాకముందే అక్కడ వరుస ఆఫర్లతో వార్తల్లో నిలుస్తోంది. అమీర్ ఖాన్ కొడుకు జునైద్ ఖాన్‌తో 'ఏక్ దిన్', రణబీర్ కపూర్‌తో ప్రతిష్టాత్మక 'రామాయణం' వంటి భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ, ఇప్పుడు మరో ఐకానిక్ రోల్ కోసం చర్చల్లో ఉంది. బాలీవుడ్ అగ్ర దర్శకుల కళ్ళు ఇప్పుడు ఈ టాలెంటెడ్ బ్యూటీపైనే ఉన్నాయి. ఆ వివరాలు ఇలా వున్నాయి..సాయి పల్లవి కేవలం కమర్షియల్ సినిమాలే కాకుండా, నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకోవడంలో దిట్ట అని మనకు తెలిసిందే. తాజాగా ఆమెకు సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్లో చక్కర్లు కొడుతోంది. దిగ్గజ కర్ణాటక సంగీత విద్వాంసురాలు ఎం.ఎస్. సుబ్బులక్ష్మి గారి బయోపిక్‌లో సాయి పల్లవి నటించబోతున్నట్లు సమాచారం. 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమా కోసం ఆమెను ఫైనలైజ్ చేశారని టాక్. అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ, సాయి పల్లవి వంటి అద్భుతమైన నటి ఈ పాత్రకు సరిగ్గా సరిపోతుందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. 'అమరన్' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న సాయి పల్లవికి ఇదొక గొప్ప మైలురాయి కానుంది.ఇక ఎం.ఎస్. సుబ్బులక్ష్మి పాత్రే కాకుండా, మరో క్రేజీ ఆఫర్ కూడా ఆమె తలుపు తట్టినట్లు తెలుస్తోంది. బాలీవుడ్ లెజెండరీ బ్యూటీ మధుబాల బయోపిక్‌ను అగ్ర దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ ప్లాన్ చేస్తున్నారు. ఈ పాత్ర కోసం కియారా అద్వానీ వంటి స్టార్ల పేర్లు వినిపించినా, భన్సాలీ మాత్రం సాయి పల్లవి వైపే మొగ్గు చూపుతున్నట్లు బాలీవుడ్ మీడియా కోడై కూస్తోంది. ఇక సాయి పల్లవికి ఉన్న నేచురల్ లుక్, అద్భుతమైన నటన మరియు దేశవ్యాప్తంగా ఉన్న పాపులారిటీ ఈ పాత్రకు ప్లస్ అవుతాయని మేకర్స్ భావిస్తున్నారు. ఇక భన్సాలీ సినిమాల్లో నటించడం అంటేనే ఒక పెద్ద గౌరవం, అలాంటిది మధుబాల లాంటి ఐకానిక్ పాత్రలో సాయి పల్లవి కనిపిస్తే అంతకంటే కావాల్సింది ఏముంది ఇంకా అంటున్నారు ఫాన్స్.ఏ హీరో పక్కన నటించాం అనేదాని కంటే, తన పాత్రకు ఎంత ప్రాధాన్యత ఉంది అనేదే సాయి పల్లవికి ముఖ్యం. అందుకే కేవలం రెమ్యూనరేషన్ కోసం కాకుండా, సబ్జెక్ట్ నచ్చితేనే ఆమె సంతకం చేస్తుంది. ప్రస్తుతం ఆమె చేతిలో ఉన్న ప్రాజెక్టులు చూస్తుంటే, త్వరలోనే బాలీవుడ్ టాప్ హీరోయిన్ల జాబితాలో ఆమె చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ఇక రామాయణంలో సీతగా, బయోపిక్స్‌లో లెజెండరీ మహిళలుగా ఆమె చేస్తున్న ఈ ప్రయాణం అద్భుతం. సాయి పల్లవి ఎంచుకుంటున్న ఈ విభిన్నమైన పాత్రలు ఆమెను ఇతర హీరోయిన్ల కంటే ఎంతో ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి.

# సాంప్రదాయంగా ఆకట్టుకుంటున్న శ్రీ లీల.. ఆ ప్రత్యేకత గమనించారా?



టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ బ్యూటీ శ్రీలీల ప్రస్తుతం సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచారు. వెండితెరపై తన డ్యాన్స్‌లతో, నటనతో కుర్రాళ్ల మతులు పోగొట్టే ఈ 'ధమాకా' పాప, తాజాగా పోస్ట్ చేసిన ఫోటోల్లో అచ్చమైన తెలుగింటి ఆడపడుచులా మెరిసిపోతోంది. మోడ్రన్ దుస్తుల్లో ఎంత స్టైలిష్‌గా ఉంటుందో, సంప్రదాయ చీరకట్టులో అంతకంటే రెట్టింపు అందంతో కనిపిస్తూ ఫ్యాన్స్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఆమె ధరించిన అవుట్‌ఫిట్ మరియు నగల్లోని ప్రత్యేకత ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది.శ్రీలీల ఈ ఫోటోషూట్ కోసం ఎంచుకున్న అవుట్‌ఫిట్ ఆమె అందాన్ని మరింత రెట్టింపు చేసింది. రిచ్ కలర్ పట్టుచీరలో ఆమె లుక్ చాలా రాయల్‌గా కనిపిస్తోంది. సాధారణంగా నేటి తరం హీరోయిన్లు మోడ్రన్ ఫ్యాషన్‌పై మక్కువ చూపుతుంటారు, కానీ శ్రీలీల మాత్రం మన సంప్రదాయ కట్టుబాట్లకు పెద్దపీట వేసింది. ఆ చీరకు మ్యాచ్ అయ్యేలా డిజైన్ చేసిన బ్లౌజ్ మరియు ఆమె కట్టుకున్న తీరు చాలా హుందాగా ఉంది. ఫోటోల్లో ఆమె చిరునవ్వు, ఆ నిండుదనానికి ఫిదా అవుతున్న నెటిజన్లు "శ్రీలీల అంటే కేవలం ఎనర్జీ మాత్రమే కాదు, అందానికి నిలువుటద్దం" అంటూ కామెంట్లు పెడుతున్నారు.ఈ ఫోటోల్లో శ్రీలీల ధరించిన నగలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కేవలం నగలు పెట్టుకోవడమే కాకుండా, మన పూర్వీకుల కాలం నాటి సంప్రదాయ డిజైన్లను ఆమె ఎంచుకోవడం విశేషం. షాట్ నెక్లెస్‌తో పాటు, దానికి తగినట్లుగా ఉన్న జుంకీలు ఆమె ముఖ వర్చస్సును పెంచేశాయి. ఇక ముఖ్యంగా నుదుట పెట్టుకున్న పెద్ద బొట్టు, తలలో పూలు ఆమెను ఒక దేవతలా మార్చేశాయి. ప్రతి నగలోనూ ఎంతో సున్నితమైన పనితనం కనిపిస్తోంది. సంప్రదాయం ఉట్టిపడేలా ఆమె ఎంచుకున్న ఈ జ్యువెలరీ సెలక్షన్ ఇప్పుడు ఫ్యాషన్ ప్రియులను కూడా విశేషంగా ఆకట్టుకుంటోంది.శ్రీలీల పోస్ట్ చేసిన ఈ ఫోటోలు నిమిషాల్లోనే వైరల్ అయ్యాయి. కేవలం ఫోటోలే కాకుండా, ఆమె ఇచ్చిన పోజులు మరియు కళ్ళతో పలికించిన హావభావాలు నెటిజన్లను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. గ్లామర్ షోకు దూరంగా, ఎంతో పద్ధతిగా ఉంటూనే ఇంత అందంగా కనిపించడం శ్రీలీలకు మాత్రమే సాధ్యమని ఆమె అభిమానులు మురిసిపోతున్నారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, అప్పుడప్పుడు ఇలాంటి ఫోటోషూట్లతో తనలోని క్లాసిక్ యాంగిల్‌ను బయటకు తీస్తూ అందరినీ ఆశ్చర్యపరచడం ఆమె స్టైల్. మొత్తానికి ఈ ట్రెడిషనల్ లుక్ శ్రీలీల కెరీర్‌లో బెస్ట్ ఫోటోషూట్లలో ఒకటిగా నిలిచిపోనుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM